నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 22 మార్చి 2024 | పేజీలు 9



## తెప్పపై రుక్మిణి సమేత శ్రీకృష్ణస్వామివారి అభయం

తిరుమల శ్రీవారి వార్షిక తెప్పోత్సవాల్లో భాగంగా రెండో రోజు గురువారం రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై భక్తులకు అభయమిచ్చారు.ముందుగా స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను శ్రీవారి ఆలయ నాలుగు మాడ వీధుల్లో వైభవంగా ఊరేగించి శ్రీవారి పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు విద్యుద్దీపాలతో అం దంగా అలంకరించిన తెప్పపై స్వామివారు ఆశీనులై పుష్కరిణిలో ముమ్మార్లు విహరిస్తూ భక్తులను కటాక్షించారు. వేదం, గానం, నాదం మధ్య తెప్పోత్సవం వేడుకగా జరిగింది. కాగా, మూడవరోజు శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు తిరుచ్చిపై సర్వాలంకార భూషితుడై పురవీధుల్లో ఊరేగిన అనంతరం కోనేటిలోని తెప్పపై ఆశీనుడై ముమ్మార్లు విహరిస్తూ భక్తులను అనుగ్రహిస్తారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి, చీఫ్ పిఆర్ఓ డాక్టర్ టి.రవి, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తిరుమల
మేజర్ న్యూస్



మూడుముక్కలాటలో

## తిరుపతి అభ్యర్థిపై పంచాయతీ

- చెప్పింది వినాలంటూ మాజీ ఎమ్మెల్యే కి క్లాస్ పీకిన లోకేష్ ...
- కలుపుకుపోవాలంటూ జన సైనికులకు నాగబాబు సర్దుబాటు
- హితబోధతో తిరుపతి అభ్యర్థి అరణినే తేల్చిన అధినేతలు
- పార్టీ నేతల బుజ్జగింపు బాటలో టిడిపి జనసేన నేతలు
- అరణి గెలుపుకు సహకరించాలని తెల్చేసిన ఇరు పార్టీ నేతలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్**
రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార పార్టీని గద్దధించి ఎలాగైనా అధికార పీఠం సాధించాలని టిడిపి, జనసేన ముమ్మర కసరత్తు చేపట్టారు. ఇందులో భాగంగా కలిసి పోటీ చేసేందుకు పొత్తును కుదుర్చుకున్నారు. తమ బలం సాలదంటూ కేంద్రంలోని బిజెపి పొత్తును కుదుర్చుకుని ఎన్నికల్లో మూడుముక్కలాట చేపట్టేందుకు తెర లేపారు. ఈ నేపథ్యంలో అభ్యర్థుల పంపకంలో మూడు పార్టీలకు సఖ్యత లోపించింది. చివరికి బిజెపికి ఎమ్మెల్యే 10, 6 ఎంపీ స్థానాలు, జనసేనకు 2 ఎంపీ స్థానాలు, 21 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించి అభ్యర్థుల ప్రకటన తేటతెల్లమ్ చేశారు. మూడు పార్టీలు తలపెట్టిన అభ్యర్థుల మూడుముక్కలాట పట్ల జనసేన, బిజెపిలో అసమతి సెగలు మిన్నంటాయి. ఓడే స్థానాలను తమ అభ్యర్థులను కేటాయించారని నిరసనలకు తెరలేపారు. దీంతోపాటు గత 30 సంవత్సరాలుగా పార్టీకి నిరంతరం శ్రమిస్తూ సీట్లు ఆశించిన టిడిపి అభ్యర్థులు వారి అనుచర గణంలో సైతం మంటలు రేకెత్తాయి. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థుల ప్రకటన నుంచి ఆందోళనలో నిరసనలు మిన్నంటాయి. నిరాశతో తమకు ఏమీ తెలియనట్టు టిడిపి, జనసేన, బిజెపి నేతలు ఎడ ముఖం పెడ ముఖంతో వెనకడుగు వేస్తూ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

మిగతా 2లో

## శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం



**టిటిడి అన్నప్రసాద్ ట్రస్టుకు నారా దేవాన్ష్ పేరుతో విరాళం**
**దేవాన్ష్ పుట్టినరోజు సంద్భంగా 38 లక్షలు విరాళం**

**తిరుమల, మేజర్‌న్యూస్**
తిరుమల శ్రీవారిని్న నారా కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపీ విరామ సమయంలో నారా లోకేష్., నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మిణి., నారా దేవాన్ష్ లు స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా కుటుంబ సభ్యులంతా కలసి మొక్కులు చెల్లించుకున్నారు.

2లో..

ఎన్నికల నిర్వహణలో

## ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీశ



8లో..

మాట్లాడుతున్న కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

నా తండ్రి పులివర్తి నానికి

## ఒక్క అవకాశం...

పులివర్తి వినీల్ ఇంటింటి ప్రచారం



2లో..

ఇంటింటి ప్రచారం చేస్తున్న పులివర్తి వినీల్

గజవాహనంపై ఊరేగిన

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి



**సోమల,మేజర్ న్యూస్**
మండలంలోని ఆవులపల్లె శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో గురువారం మోహిని ఉత్సవం సందర్భంగా స్వామివారు గజవాహనంపై పురవీధులలో ఊరేగారు. ఉదయం మూల విగ్రహానికి ప్రత్యేక అలంకరణ అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంపై సాయంత్రం ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తమ ఇండ్ల వద్దకు వచ్చిన స్వామి వారిని కర్పూర హారతితో స్వాగతం పలికి మొక్కులు తీర్చుకున్నారు.

శిలాఫలకాలకు

## ఎన్నికల కోడ్ నిబంధనలను వర్తించదా.?

ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఆప్ పిర్యాదు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :**
రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ప్రజా ప్రతినిధులు, శిలాఫలకాలు, ముఖ్య నేతల విగ్రహాలను కనపడకుండా ముసుగు తొడగాలి. కానీ దానికి విరుద్ధంగా యూని వర్సిటీలోని ఎం.ఎ.కామార్స్ నూతన భవనం నుండి వేదిక్ యూనివర్సిటీకి వెళ్లే మార్గంలో తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ వేసిన రోడ్డు శిలాఫలకంలో తిరుపతిలోని ప్రముఖ రాజకీయ నాయకుల పేర్లు ప్రజల అందరికీ తెలిసే విధంగా ఉన్నాయని, కోడ్ అమల్లోకి వచ్చినా కూడా తిరుపతిలో శిలాఫలకాలకు ఎన్నికల కోడ్ వర్తించదా అని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నీరుగట్టు నరేష్ అధికారులను ప్రశ్నించారు.

2లో..



త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే

## మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తా

**మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**

**గూడూరు రూరల్. మేజర్‌న్యూస్ :** త్వరతా గతిన మరమ్మత్తులు చేపట్టి .ప్రజలకు త్రాగు నీరు ఇవ్వకపోతే ప్రజలతో కలసి బిందెలతో. మునిసిపాలిటీని ముట్టడి చేస్తామని .మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ హెచ్చరించారు. గురువారం గూడూరు లోని .తమ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిర్బంధ పన్నువసూళ్ళు అయితే చేస్తారు... కానీ మంచినీళ్లు మాత్రం ఇవ్వరా? గూడూరు పట్టణ ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యమా!గూడూరు పట్టణంలో గత మూడు రోజుల నుండి నీటి సరఫరా లేక గూడూరు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే పగిలిన పైపులైన్లు యుద్ధం ప్రాతిపదికన బాగు చేయాల్సి ఉండగా, మీనమేషాలు లెక్కేసుకుంటూ నీటి సరఫరా పునరుద్ధరించడానికి ఇంకా రెండు రోజులు ప డుతుంది అని చెప్పడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుందన్నారు.

2లో..



మొదటిపేజీతరువాయి....

## శ్రీవారిని దర్శించుకున్న నారా కుటుంబం



దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా టిటిడి అన్నప్రసాద ట్రస్ట్ కు 38 లక్షల విరాళం అందించారు. దీంతో ఒక రోజంతా టిటిడి తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో దేవాన్ష్ పేరు మీద అన్నప్రసాద వితరణ నిర్వహిస్తారు టిటిడి.. ప్రతి ఏడాది దేవాన్ష్ పుట్టినరోజు చంద్రబాబు కుటుంబ సభ్యులు అన్నదాన ట్రస్టుకు డొనేషన్ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇక దేవాన్ష్ నామకరణం, అన్నప్రాశన కూడా తిరుమల లోనే జరగడం విశేషం. ఇక టిటిడి దాతల కోసం శ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం ట్రస్ట్ లో మూడు రకాల ప్రత్యేక స్కీములు అమలు చేస్తోంది టీటీడీ. ఒక రోజు మొత్తం దాత పేరు మీద అన్న ప్రసాద వితరణ జరగాలంటే రూ. 38 లక్షలు ట్రస్టుకు డొనేషన్ చేయాల్సి ఉంటుంది. అదే మధ్యాహ్నం కానీ లేదా రాత్రి కానీ ఒక పూట అన్న ప్రసాద వితరణ చేయాలంటే రూ. 15 లక్షల రూపాయలు విరాళం చేయాల్సి ఉంటుంది. ఉదయం పూట అల్పాహారం మాత్రమే డొనేట్ చేసే దాతలు రూ. 8 లక్షలు టిటిడికి చెల్లిస్తే వారి పేరు మీద అన్న ప్రసాద వితరణ జరిగినట్టుగా బోర్డులో దాత పేరు ప్రదర్శిస్తుంది టిటిడి.



# మూడుముక్కలాటలో తిరుపతి అభ్యర్థిపై పంచాయతీ

ఇదే తరహాలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్న టిడిపి తిరుపతి అభ్యర్థి ప్రకటనలో ఇదే తరహాలో నిరసన సెగలు నిన్నంటాయి. జనసేన తరఫున ఆరణి శ్రీనివాసులు అభ్యర్థిత్వాన్ని ప్రకటించడంతో ఆయన స్థానికంగా గృహప్రవేశం చేసి అందర్నీ కలుపుకొని పోయే ప్రయత్నాలకు తెరలేపారు. అయినా టిడిపికి కంచుకోటగా నిలిచిన తిరుపతిలో టిడిపికి కాకుండా జనసేనకు టికెట్ ఇవ్వడంతో ఆ పార్టీలో నేతలు మరింత రగిలిపోతూ కుమ్ములాటలకు దారి తీసింది. విషయం తెలుసుకున్న అయ పార్టీ నేతలు టిడిపి జనసేన నేతలను తమప్రయత్నాలు సాగించారు. ఇందులో భాగంగా విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో పంచాయతీ నిర్వహించేందుకు జనసేన పార్టీ నేత నాగబాబు తిరుపతి పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. నాగబాబు పిలుపుమేరకు తిరుపతి జనసేన నేతలు విజయవాడ బాట పట్టారు. పోత్తులో భాగంగా అధిష్టానం నిర్ణయించిన మేరకు పార్టీ అభ్యర్థులకు సహకరించి అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడమే లక్ష్యంగా ముందుకు సాగాలని తిరుపతి జనసేన నేతలకు నాగబాబు హితోపదేశం చేశారు. ఇదే తరహాలో తన కుమారుడు దేవాన్ష్ జన్మదినాన్ని పురస్కరించుకొని నారా లోకేష్ బాబు కుటుంబం బుధవారం రాత్రి తిరుమలకు చేరుకుంది. జనసేన అభ్యర్థి ప్రకటన పట్ల అసమతితో వ్యతిరేకతను సాటుతున్న టిడిపి నేతలను తిరుమలలో తనను సంప్రదించాలని లోకేష్ సైతం టిడిపి పార్టీ నేతలకు హుకుం జారీ చేశారు. లోకేష్ ఆదేశాలతో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ తిరుమల అతిథి గృహానికి చేరుకుని నారా లోకేష్ ను సంప్రదించింది. ఈ సందర్భంగా తిరుపతి జనసేన అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరిన సుగుణమ్మకు నారా లోకేష్ క్లాస్ పీకినట్టు తెలిసింది. తిరుమల దర్శనం కోసం వచ్చిన ఆయనను కలసి తన సేవలు గుర్తించి జనసేన టికెట్టు ఇప్పించాలని కోరిన సమయంలో హిత బోధ చేశారని సమాచారం. తిరుపతి స్థానం జనసేనకు కేటాయించామని, ఆ పార్టీ అభ్యర్థి విషయంలో తాను ఎలా జోక్యం చేసుకుంటానని కనాకండిగా నారా లోకేష్ తేల్చి చెప్పేశారు. రాజకీయాలలో ఇలాంటివి సహజమేనని, పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా కలిసి పని చేయాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వస్తే తగిన గుర్తింపు ఇస్తామని సుగుణమ్మను సర్దుబాటు చేశారు. ఓ పక్క తన పార్టీ మాజీ ఎమ్మెల్యే అయినా సుగుణమ్మకు హితబోద చేసి పంపివేసిన నారా లోకేష్ మరోపక్క తిరుపతి జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరణి శ్రీనివాసులును సైతం పిలిపించి మాట్లాడడం జరిగింది. దీంతో ఇరువురిని సర్ది చెప్పి తిరుపతి సీటు ఆరణికే అని నారా లోకేష్ తేల్చేశారు. మరి విజయవాడలో జనసేన నేతలు నాగబాబుతో మంత్రాలు ఎంతవరకు వచ్చాయి అన్నది తెలియాల్సి ఉంది.



## ఆమినిగుంట చెరువులో మట్టి తోలడాన్ని అడ్డుకున్న తె.దే.పా

**చౌడేపల్లి(మేజర్ న్యూస్)**మండలం లోని ఆమినిగుంట చెరువు లో వైస్ యం.పి.పి సుధాకర్ రెడ్డి తన వ్యవసాయ పొలానికి మట్టి తోలుకోవడానికి నీటి పారుదల శాఖ నుండి అనుమతులు తీసుకొని మట్టిని తరలించుకుంటుంటే తెలుగుదేశం పార్టికి చెందిన నాయకులు అడ్డుకోవడం జరిగింది.ఐతే అనుమతుల పత్రం చూపిస్తున్ననూ అడ్డుకోవడం తో లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తుందని చౌడేపల్లి పోలీసులు ముందస్తుగా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.అందులో తెలుగు దేశం పార్టికి చెందిన చుక్కావారిపల్లి కి చెందిన గిరిరాజు,ఆదినారాయణ ,తెల్లనీళ్ళ పల్లికి చెందిన రమేష్ రెడ్డి (చిట్టి), దుర్గసముద్రంకి చెందిన పరమేష్, ప్రకాష్,చారాలకు చెందిన భూపతి తదితరులు ఉన్నారు. ముందస్తు గా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పై వారిని అదుపులోకి తీసుకున్నారు.

# సమాజానికి యువత అవసరం




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**నేటి సమాజానికి యువత ఎంతో అవసరమని నెహ్రూ యువజన సేవాసంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి చెప్పారు. మల్లంగుంట లో గురువారంశ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్-15, ఇంజనీరింగ్ ఈసీఈ వాలంటీర్లు, పోగ్రామ్ అధికరణ డాక్టర్ డి.యువశ్రీ ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ యువజన సేవా సంఘం అధ్యక్షురాలు జ్యోతిలక్ష్మి విచ్చేసి మాట్లాడారు. నేటి సమాజంలో యువత నిర్వహించాల్సిన విధులు గురించి తెలియజేసారు. సమాజ కార్యక్రమాల్లో యువత ఎలా పాల్గొనాలి అనే విషయాన్ని వారికి తెలియజేస్తూ ప్రోత్సహించారు. అనంతరంశ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం న్యాయ శాస్త్రం విభాగం నుంచి విద్యార్థులు విచ్చేసి బాలల హక్కులు, సైబర్ క్రైమ్, ప్రాథమిక హక్కులపై అవగాహన కల్పించారు.

## హెర్నియా వ్యాధితో బాధపడుతున్న లేగ దూడకు శస్త్ర చికిత్స

**సోమల,మేజర్ న్యూస్:**
మండల కేంద్రమైన సోమల బజారు వీధికి చెందిన రైతు రామచంద్రయ్య కు చెందిన ఆవు రెండు నెలల క్రితం పెయ్యదూడను ఈనింది. దూడ పుట్టినప్పటి నుండి అంబులికల్ హెర్నియా అనే వ్యాధితో బాధపడుతూ ఉండగా పశు వైద్యాధికారిని డాక్టర్ చందన ప్రియ దృష్టికి వ్యాధితో బాధపడుతున్న దూడ విషయం వచ్చింది. దీంతో ఆమె గురువారం దూడకు రైతు ఇంటి వద్దనే ఆపరేషన్ చేసి వ్యాధికి సంబంధించిన కణజాలాలను శస్త్ర చికిత్స ద్వారా తొలగించి దూడకు వ్యాధి నుండి విముక్తి కలిగించినట్లు తెలిపారు. ఆపరేషన్ తర్వాత దూడ ఆరోగ్యంగా ఉందని మరి కొద్ది రోజులు వైద్యుల పర్యవేక్షణలో మందులు దూడకు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్యాధికారిణి దూడకు వ్యాధి నుండి విముక్తి కలిగించడంతో రైతు రామచంద్రయ్య ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కుపై అవగాహన



**సోమల, మేజర్న్యూస్:**ప్రతి ఒక్కరూ ఓటు హ క్కుపై అవగాహన కలిగి ఉండాలని వెలుగు ఏ పీయం శివయ్య తెలిపారు.మండలంలోని నం జంపేట పంచాయతీ గురువారం మహిళా స్వ యం సహాయ సంఘాల సభ్యులకు ఓటు హ క్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం ని ర్వహించారు. అనంతరం పూర వీధుల్లో ర్యాలీ నిర్వహించి కూడలిలో మానవహారం చేసి స భ్యుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవడంతో పాటు బ్రతుకుతెరువు కోసం ఎవరైన గ్రామం బయట ఉన్నట్లైతే వారందరిని కూడా పిలిపించి ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాల్సిన బా ధ్యత ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురా లిపై ఉందన్నారు.కార్యక్రమంలో సీసీ నరసింహులు,సంఘమిత్రలుఅగస్త్రీ,అమరావతి,రే ణుక పాల్గొన్నారు.

# తిరుపతి సీటుపై కీలక నిర్ణయం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఉమ్మడి కూటమి అభ్యర్థి తిరుపతి సీటుపై త్వరలోనే కీలక నిర్ణయం చెబుతానని టిడిపి ముఖ్య నేతలకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు.నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా గురువారం ఉదయం శ్రీవారిని కుటుంబ సమేతంగా నారా లోకేష్ దర్శించుకున్నారు. అనంతరం ఆయన అతిథిగృహంలో తిరుపతి టిడిపి ముఖ్య నేతలు ఊకా విజయ్ కుమార్, జేబి శ్రీనివాస్, పులిగోరు మురళి కృష్ణ రెడ్డి, మహేష్ యాదవ్ ఆయనతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నారా లోకేష్ కు టిడిపి సీనియర్ నాయకులు ఊకా విజయ్ కుమార్ శ్రీవారి ప్రతిమను అందజేశారు. అలాగే ఆయన కుమారుడు దేవాన్ష్ కు ముఖ్య నాయకులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిలో నెలకొన్న రాజకీయ పరిణామాల గురించి లోకేష్ కు వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యాచరణను తెలియజేస్తామన్నారు.

మొదటిపేజీతరువాయి....

## శిలాఫలకాలకు ఎన్నికల కోడ్ నిబంధనలను వర్తించదా.?

కోడ్ పూసిన తిరుపతిలో మాత్రం శిలాఫలకాలకు ముసుగు వేయడం అధికారులు మరిచారని, వెంటనే యూనివర్సిటీలోని శిలాఫలకాలకు ముసుగులు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తిరుపతి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఫిర్యాదు చేస్తూ సి విజన్ యాప్ లో ఫిర్యాదు చేసనట్లు తెలిపారు. అలాగే తిరుపతి నగరలో పరిధిలోని పలు ప్రాంతాలలో శిలాఫలకాలు, స్టిక్కర్లు, వాల్ పోస్టర్లు, వాల్ పెయింటింగ్స్ జనసంచార ప్రాంతాల్లో ఉన్నాయని, వెంటనే వాటికి ముసుగులు వేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తా

గత 15 ఏళ్ల క్రితం కోట్ల రూపాయల ఖర్చు పెట్టి కండలేరు నుండి గూడూరు పట్టణానికి నీరంధించేందుకు పైప్ లైన్ వేసి ఆ పైప్ లైన్ ద్వారా వేములపాలెంలో నీటిని ప్యూరిఫై చేసి పట్టణానికి అందించేవారు.వారం రోజుల నుండి పైపు లైన్లు పగిలిపోయి నీటి సరఫరా సరిగా లేక పట్టణ ప్రజలు దాహార్తితో అల్లాడిపోతుంటే మున్సిపల్ అధికారులు చోద్యం చూడడం విచారకరంమన్నారు.వేసవికాలంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు సిద్ధం చేసుకుని ఉండాల్సి ఉండగా, అవేమీ పట్టనట్లు మునిసిపల్ అధికారులు సాకులు చెబుతూ, నిధులు లేమి తో పైప్ లైన్లు పునరుద్ధరించలేక ఇబ్బందులకు గురవుతున్నామని చర్చిం చుకోవడం ప్రభుత్వ వైఫల్యం తీవ్రంగా స్పష్ట మౌతుంద న్నారు. మార్చి నెలలో ఆస్తి పన్నులు కొళాయి పన్నులు ఇతర వివిధ రకాల పన్నులు మున్సిపాలిటీకి రావాల్సి ఉండగా వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో స్పెషల్ టీం లు ఏర్పాటు చేయించి మైకులు పెట్టి పన్నులు కట్టండి అంటూ ప్రచారం చేస్తూ, ప్రజల వద్ద నుంచి ఒత్తిడి చేసి పన్ను వసూలు చేసే దాంట్లో ఉన్నంత ఉత్సాహం పైపులైన్లు పగిలిపోతే వాటిని బాగు చేసి పట్టణ ప్రజలకు నీరు అంధించాల్సిన దాంట్లో తమ బాధ్యతను విస్మరించడం మునిసిపల్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనంగా మారిందన్నారు.ఈ పన్ను వసూళ్ల ద్వారా వచ్చే డబ్బులు అంతా ఏం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ ప్రశ్నిస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పాలకమండలి ఆధ్వర్యంలో ఎప్పుడు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి దానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా అంతరాయం వలన పట్టణ ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకునేవారు. ఇప్పుడు పాలకమండలి లేని లోటు మరియు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరి స్పష్టంగా తెలుస్తోంది. దీనిని తెలుగుదేశం పార్టీ తరఫున తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. నీటి సరఫరాని పునరుద్ధరించి పట్టణ ప్రజలకు నీరు అంధించకపోతే ఎల్లుండి పట్టణ ప్రజలతో కలిసి మునిసిపల్ కార్యాలయాన్ని బిందెలతో ముట్టడించి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. వెంటనే మున్సిపల్ అధికారులు నీటి సరఫరాని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు..

## నా తండ్రి పులివర్తి నానికి ఒక్క అవకాశం...

**చంద్రగిరి, మేజర్ న్యూస్ ...** తన తండ్రి చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానికి ఒక్క అవకాశం ఇవ్వాలని పులివర్తి వినీల్ ఓటర్లను అభ్యర్థించారు. మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన చంద్రగిరి మండలం, పిచ్చినాయుడు పల్లె పంచాయితీలో పర్యటించారు. ఈ సందర్భంగా జనసేన ఇన్చార్జ్ దేవర మనోహర్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లినేని సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో ఇరు పార్టీల నాయకులు పులివర్తి వినీల్ కు ఘన స్వాగతం పలికారు. వినీల్ ఇంటింటికి తిరుగుతూ మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఎలాంటి అవినీతి ఆరోపణలు లేని నా తండ్రి పులివర్తి నానిని గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని 10వేల మంది యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని చెప్పారు. అందుకు తగిన ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం,జనసేనపార్టీలనేతలు, పాల్గొన్నారు

### అర్హులైన పౌరులందరినీ
# ఓటుహక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలి

**స్వీప్ శిక్షణలో మండల సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్**


మాట్లాడుతున్న నోడల్ అధికారి నరేష్

**సత్యవేడు, మేజర్‌న్యూస్ :** అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగిం చుకునేలా ప్రోత్సహించాలని తిరుపతి జిల్లా స త్యవేడు మండల సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్ కోరారు .గురు వారం ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు అక్షరాస్యత,ఎన్నికల ప్రక్రియకు ఓటర్లను సంసిద్ధం చేయడంపై(స్వీప్) పంచాయతీ సెక్రటరీలకు,సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా సోషల్ మీడియా నోడల్ అధికారి హరీష్ పలు అంశాలను ప్రస్తావి ంచారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ప్రాథమిక పరిజ్ఞానాన్ని ఓటర్లకు అందించాలని ఉద్దేశంతో స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అన్నారు. తద్వారా ఎన్నికల సమ యంలో సమాచా రంతో కూడిన నిర్ణయా న్ని ఓటర్లకు తీసుకునే అవకాశం ఏర్పడు తుందన్నా రు. దీంతోపాటు ఎన్నికల సంఘం తీసుకొచ్చిన సి విజిల్ యాప్ ద్వారా ఎన్నికల ప్రచారంలో,ఎన్నికల సమయం లోనూ చోటు చేసుకునే అవకతవకలపై సంబంధిత జిల్లా ఎన్నికల అధికారికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లోనే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు.సి విజిల్ యాప్ పై ఓటర్లకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పంచాయతీ సెక్రటరీలపై ఉందన్నారు.అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగితే దీనిపై ఎలా ఫిర్యాదు చేయాలో ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు ఇప్పటికే దీని సంబంధించిన ఎన్నికల ప్రవర్తన నియమావళి కమిటీలు ఏర్పాటయి ందన్నారు. అలాగే వృద్ధులకు, వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కును వినియోగించుకునే విసులుబాటు వచ్చిందన్నారు.ఇదేగాక ఫేస్బుక్, ట్విట్టర్,ఇన్స్టాగ్రామ్ తదితర మాధ్యమం ద్వారా స్వీప్పై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.అన్ని ఈవె ంట్లు కార్యాచరణలను డిజిటల్ ప్లాట్ఫారమ్‌లో సంగ్రహించడానికి భారత ఎన్నికల సంఘం వెబ్ ఆధారిత పరిష్కా రాన్ని అభివృద్ధి చేసిందన్నారు. ఇది భారతదేశంలో ఓటరు విద్య మరియు ఎన్నికలలో పాల్గొనడంపై సమాచారం మరియు వనరులను అందిస్తుందని ఆయన చెప్పారు. అయితే ఈ పోర్టల్ 2009లో ప్రారంభమైఇంగ్లీష్,హిందీ వంటి భాషల్లో ప్రస్తుతం అందుబాటులో ఉందన్నారు. ఓటర్లకు ఎన్నికల ప్రక్రియ గురించి అవగాహన కల్పించడానికి వారి అవగాహనను పెంచడానికి వివిధ రీతుల మీడియా ద్వారా చేరుకునే బహుళ-జోక్య కార్యక్రమాలను నిర్వహించడానికి స్వీప్ విభాగం ఉన్నట్టు ఆయన గుర్తు చేశారు. ఈ శిక్షణా కార్యక్రమానికి సత్యవేడు పంచాయతీ సెక్రటరీ మునిరవికుమార్, ఇరుగుళం సెక్రటరీ ప్రకాష్, మాధ వి, కుముద, యుగంధర్,లీలామాధవ్ ,లోకేశులు,రమణమూర్తి,జలజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో శ్రీవారికి ప్రత్యేక పూజలు


పూజాసామాగ్రిని అందచేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వెలసిన జ్ఞానప్రద శ్రీవెంకటేశ్వర స్వామి అత్యంత వైభవం ప్రత్యేక పూజలు ప్రత్యేకతలు చేపట్టారు. యూనివర్సిటీలో శ్రీవారి ఆలయాన్ని నెలకొల్పి నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి కావడంతో గురువారం రెండవ వార్షికోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొల్పి అర్చకులు వాసుదేవ భావనారాయణ స్వామి, శ్రీనివాస్ దీక్షితుల ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకంను కన్నుల పండగ నిర్వహించారు. అనంతరం స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో వివిధ రకాల హెూమాలను చేపట్టారు. వర్సిటీ అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలు ఈ హెూమాధి కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామివారి కి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అక్కిపల్లి మునికృష్ణ యాదవ్,పొన్న జేజి రెడ్డి, శేఖర్, సిద్దారెడ్డి, కొట్టే సుబ్రహ్మణ్యం రెడ్డి, లక్ష్మీ, లలిత భాగవతులు శ్రీనివాసులు, ప్రొఫెసర్ కే భానుమూర్తి, ప్రసాద్, సిరిగిరి రమేష్ బాబు, ప్రవచనకర్త గరికపాటి రమేష్ బాబు, నాగరాజు శర్మ, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, టీచర్ తిరుమలయ్య, పాల్గొన్నారు.

### ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం


విరాళాన్ని అందచేస్తున్న దృశ్యం

**తిరుమల, మేజర్‌న్యూస్:** బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ పర్సన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ గురువారం ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20 లక్షలు విరాళం అందించి ంది.ఈ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ మేరకు విరాళం డిడిని తిరుపతిలోని పరిపాలన భవనంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డికి అందజేశారు.

## లోకేష్‌కు ఘన వీడ్కోలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు ఆ పార్టీ నాయకులు నుంచి ఘన వీడ్కోలు లభించింది. బుధవారం లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు కావడంతో బుధవారం తిరుమలకు చేరుకొని గురువారం ఉదయం నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి, నారా లోకేష్ ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, శ్రీవారిని దర్శించు కుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నారా లోకేష్ కుటుంబ సభ్యులు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో సుగుణమ్మ నారా లోకేష్‌ను టిడిపి నాయకులతో కలిసి వీడ్కోలు పలికారు. నారావారి మనవడు దేవాన్ష్ కు సుగుణమ్మ శ్రీవారి ప్రతిమను అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.టిడిపి నగర అధ్య క్షులు వట్టికుంట శంకర్ నా రాయణ, ముని శేఖర్ రాయల్, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఆ పార్టీ తిరుపతి నియోజక వర్గం తెలుగుదేశం జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ తిరుమల పర్యటన ముగించు కొని తిరుగు ప్రయాణంలో భాగంగా తి రుపతి ఎయిర్పోర్ట్ నందు వీడ్కోలు పలికిన తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి మన్నూరు సుగుణమ్మ, ముఖ్య నాయకులు.పాల్గొన్నారు


నారాలోకేష్‌కు విడ్కోలు పలుకుతున్న దృశ్యం

## పి.ఇ.ఎస్ ఆసుపత్రి నందు న్యూరోసర్జరీ కీ.హెూల్ శస్త్ర చికిత్స


మాట్లాడుతున్న వైద్యాధికారులు

**గుడుపల్లి, మేజర్‌న్యూస్:** పిఇఎస్ ఆసుపత్రి నందు అరుదైన కీ-హెూల్ శస్త్ర చికిత్సను న్యూరో సర్జరీ వైద్యులు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. సుబ్రమణ్య ఎన్. కె తెలియజేసారు .ఈ నెల 13 వ తేదీ గుడిపల్లి మండలానికి చెందిన జయమ్మ 43 సంవత్సరాల వ్యక్తి మూర్ఛ వ్యాధితో బాధపడుతూ గత 4 సంవత్సరాలుగా బెంగళూరు,వేలూరు మొదలగు అన్ని ప్రదేశాలలో అనేక ఆసుపత్రులను సందర్శించినట్లు అయిన జబ్బు నయం కాకపోవడంతో ఆమె స్పృ హలేక కోమా స్థితిలో పిఇఎస్ ఎ మర్జెన్సీ విభాగంకు వచ్చినట్లు అక్కడ వైద్యులు పరిశీలించి పి ఇ ఎస్ ఆస్పత్రి నందలి న్యూరో సర్జరీ వైద్యులను సంప్రదించగా న్యూరో సర్జరీ వైద్యులు డా.మయూర్ వినయ్ కుమార్ ఆమెకు అత్యవసరంగా సి.టి , ఎమ్ ఆర్ ఐ స్కాన్ లు ని ర్వహి ంచి ఆమె యొక్క మెదడు దగ్గర పెద్ద బంతి సైజు కణితి ఉన్నట్లు అది రక్తనా ళముల మధ్య చుట్టబడి ఉన్నట్లు గుర్తి ంచి ఈ లాంటి కణితల వలన కొన్ని స మయములలో ప్రాణాపాయం జరుగు అవకాశం ఉంటుందని ఈ పరిస్థితిని రోగి బం దువులకు తెలియజెసి అత్యవ సర శస్త్ర చికిత్స నిర్వహించినట్లు తెలి యజేసారు .ఇలాంటి శస్త్ర చికిత్సలకు తల భాగం ఓపెన్ చేయవలసి ఉంటు ందని కానీ రోగిపరిస్థితిని గుర్తించి కంటి పై భాగం నుండి కీ హెూల్ సర్జరీ నిర్వ హించినట్లు ఈ యొక్క శస్త్ర చికిత్స సు మారు 07 గంటల సమయం నిర్వహిం చినట్లు తెలియజేసారు. ఈ యొక్క శస్త్ర చికిత్సను న్యూరోసర్జరీ వైద్యులు డా. మయూర్ ,మత్తువైద్యులు డా.మోహన్ బృందంచే నిర్వహించినట్లు ప్రస్తుతం ఈమె ఆరోగ్యంగా ఉన్నట్లు ఈ శస్త్రచి కిత్స పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిర్వహించినట్లు ఇలాంటి శస్త్ర చికిత్సలు పెద్ద నగరాలలో, కార్పొరేట్ హాస్పిటల్‌లలో నిర్వహిస్తారని ప్రస్తుతం ఇలాంటి సౌకర్యం పి ఇ ఎస్ ఆసుపత్రి నందు ఉన్నట్లు తెలియజేసారు .ఇలా ంటి అరుదైన శస్త్ర చికిత్సలు నిర్వహి స్తున్న న్యూరోసర్జరీ వైద్యులు డా. మ యూర్ వినయ్ కుమార్ కాకును ఆసు పత్రి యాజమాన్యం అభినందించింది .ఈ కార్యక్రమంలో డా.పూజ, స్టాఫ్ న ర్స్ నీలమ్మ మరియు బృందం పాల్గొ న్నారు.

## చరిత్రలో నిలిచేలా..సీఎం జగనన్న విజయం

**సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టనున్న ప్రజలు... పోలింగ్ బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి**
**తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**


మాట్లాడుతున్న తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్...** సీఎం జగనన్న విజయం చరిత్రలో నిలిచేలా ప్రజలు తీ ర్పు ఉంటుందని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. సంక్షేమం, అ భివృద్ధికి పట్టం కట్టనున్నారని స్పష్టం చేశా రు.గురువారం తుమ్మలగుంటలో చంద్రగిరి నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ నా యకులతో సమావేశం అయ్యారు. పో లింగ్ బూత్ కమిటీల బలో పేతం, ప్రభు త్వ పథకాల ప నితీరు, సీఎం జగనన్న అ మ లు చేసిన పథకాలు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని ప్రజ ల్లోకి తీసుకెళ్లడం తదితర అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా చంద్ర రి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లా డుతూ. రా ష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం ఒక్క వై ఎస్ఆర్సీపీతోనే సాధ్య మని తెలిపారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హా మీలను 99 శాతం అమలు చేసిన ఘనత సీ ఎం జగన్మోహన్ రెడ్డికి మాత్రమే ద క్కు తుందన్నారు. ప్రజల కు అత్యవసరమైన విద్య, వైద్య సేవలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని తెలియజ ేశారు. అ మ్మ ఒడి, విద్యా దీవెన, విద్యా కానుక, వసతి దీవె నలతో పాటు నాడు - నేడు పథకం ద్వారా పాఠశా లల అబివృద్ధికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. ఆసుపత్రుల ఆధునీకరణ కూడా చేపట్టా రని వివరించారు. మెరుగైన వైద్య సదు పాయాలు కల్పించా రన్నారు. ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రూ. 25 లక్షల వ రకు ఉచితంగా వైద్య సేవ లు పొందే విధంగా అవకాశం కల్పి ంచారని వె ల్లడించారు. సీఎం జగనన్న ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిం చాలన్నారు. బూత్ కమిటీలు సమర్థవం తంగా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. . ఈ మేరకు తుడా ఛైర్మె న్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో నియో జక వర్గం పరిధిలోని వైఎస్ఆర్సీపీ నాయ కు లు తదితరులు పాల్గొన్నారు.

### మే 2నుంచి ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఏపీ ఆర్ సెట్ 2023-24 ప్రవేశ పరీక్షలు మే 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించి నట్లుఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దేవ ప్రసాద్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పీహెచ్. డీ సీట్ల భర్తీకి ఏపీ ఆర్ సెట్ 2023- 24 నోటిఫికేషన్ వెలబ డిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు మార్చి 19తో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే, ఈ నెల 29 వరకూ రూ.2 వేలు అపరాధ రుసుంతోనూ, ఏప్రిల్ 6వ తేదీ వర కూ రూ. 5 వేలు అపరాధ రుసుంతో దరఖాస్తు గడవు నిచ్చారు. ఏప్రిల్ 10వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చుఅని తెలిపారు.

## నారా దేవాన్ష్‌కు జన్మదిన శుభాకాంక్షలు


నారాలోకేష్‌ను కలిసిన టీడీపీ నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నారా చంద్రబాబు నాయుడు మనవడు, నారా లోకేష్ కుమారుడు దైవాన్స్ పుట్టినరోజు వేడుకలు వారి కుటుంబం తిరుమలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నారా దైవాన్స్ కు పలువురు టిడిపి నాయకులు నేరుగా కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు పోటీపడ్డారు. నారా దైవాన్స్ ను తిరుపతి నియోజకవర్గ చెందిన పలువురు టిడిపి నాయకులు కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నారా లోకేష్‌ను తిరుపతి కోఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీ కృష్ణారెడ్డి, ముని రామయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు వూకా విజయ్ కుమార్, జేబీ శ్రీనివాస్, మహేష్ యాదవ్ పాల్గొన్నారు.


నాశనమైన వరి పంట

## ఏనుల దాడులలో వరి పంట నష్టం

**సోమల, మేజర్‌న్యూస్:** ఏనుగులు దాడులతో పంటలు నష్ట పోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం రాత్రి మండలంలోని పెద్ద ఉప్పరపల్లె పంచాయతీ రెడ్డివారిపల్లె చెందిన ఈశ్వర య్య,చెంగల్రాయప్ప, క్రిష్ణప్పలకు చెందిన వరి పైరుపై ఏనుగులు నడుచుకుంటూ వెళ్లడంతో వాటి పాద ముద్రలు పడినచోటులోని పంట దెబ్బతిన్నా యి. రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లాలంటే రైతుకు హడలిపోతున్నారు. అటవీశాఖ అధికారులు చర్యకు తీసుకుని ఏనుగుల బారి నుంచి తమ పంటలను కాపాడాలని కోరుతు న్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి
# భారీగా వలసలు
### ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటా.. పులివర్తి నాని

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గత ఐదేళ్ల నుంచి చేస్తున్న ప్రజా ఉద్యమాలకు, సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరామని పలువురు పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండలం, తనపల్లిలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో గురువారం పులివర్తి నాని సమక్షంలో టి.వెంకట ముని ఎక్స్ వార్డ్ మెంబర్, పి.ఓబు లేసు రిటైర్డ్ సిఐ, ఎస్.ప్రసాద్, పి.వెంకటేష్, కే.సూరి, ఈ. వెంకటేష్, పి.శ్రీధర్ రెడ్డి, సీఎం చంద్రబాబు, టీ.ప్రసాద్, బి.సూరిబాబు, ఎం.రమణ, యన్.నాగరాజు, ఎం.మురుగేష్, వై.రఘు, టి. లక్ష్మీదేవి ఎక్స్‌వార్డ్ మెంబర్, ఈ.గౌరీ, ఎస్. సంధ్య, ఏ.విజ యలక్ష్మి, జి.రాజి, ఎం.పద్మమ్మ, ఎస్.లత, పీ.తులసి, కే.భార తమ్మ, ఏ.లక్ష్మి, కె. లక్ష్మి, కె.నాగమణి, ఎం.సావిత్రమ్మ, కే.రాజమ్మ వీరితో పాటు మొత్తం 35 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికీ పులివర్తి నాని పార్టీ కండువాలు కప్పి సాదర ంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తాను అందరికీ అందబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని భరోసా ఇచ్చారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వమేనని గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు అభివృద్ధి చేస్తామని బ రోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబా బు ఇటీవల విడుదల చేసిన సూపర్ సిక్స్ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

# సర్కారు ఆసుపత్రి సర్వం చెత్తమయం

### ఆసుపత్రి ఆవరణంలో ఎక్కడ చూసినా చెత్తే చెత్త... శానిటరీ పనివారు ఉన్నా నిరుపయోగమే!!



**దొరవారిసత్రం మేజర్ న్యూస్:** –ప్రజారోగ్యం అందించే ప్రభుత్వ ఆసుపత్రులు స్వచ్ఛతకు దూరమవుతూ! అ పరిశుభ్రతకు చేరువవుతున్నాయి. ఎల్లవేళలా రోగులు వైద్యానికి వచ్చే ప్రభుత్వ ఆసుపత్రుల పరిసర ప్రాంగణాలు అపరిశుభ్రంగా తయారవుతున్నాయి.ఇందుకు నిదర్శనం గానే జాతీయ రహదారి పక్కనే ఉన్న దొర వారి సత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర చుట్టూ ఉన్న పరిసరాలు పలు రకాల వ్యర్థాలతో నిండిపోయి ఉంది. నిత్యం ఆసుపత్రి లోపలి పరిసరాలను శుభ్రపరచుట, వాడిన వ్యర్థాలను తొలగించే ప్రక్రియ ప్రతిరోజు చేయాల్సి ఉంది. అదేవిధంగా పరిసర ప్రాంతాలు, ప్రాంగణాన్ని రోజువారి శుభ్రం చేసి స్వచ్ఛ ఆసుపత్రి అనే విధంగా తయారు చేసేందుకు ఇటీవల కాలంలో ఆశానిటరీ అటెండర్ ,వాచ్‌మాన్ పోస్టును భర్తీ చేశారు. అయితే ఆ కాంట్రాక్టు ఉద్యోగి శుభ్ర త పరిశుభ్రత మన విధి కాదు, అన్నట్టుగా వ్యవహరిస్తూ రోజువారి డ్యూటీకి వచ్చినా క్లీనింగ్ విభాగంలో పాలు పంచు కోకుండా వచ్చాం! వెళ్ళాం అన్న ధరణిలోని చరవాణితో సంభాషణ చేసుకుంటూ నాలుగు గంటలకు వెళ్తున్నారు. శానిటరీ అ టెండర్ వచ్చి వారం రోజులు పై పడుతున్న ఆసుపత్రి పనుల్లో సహక రించక, పరిసరాలను శుభ్రపరచకుండానే వదిలివేయడ ంతో ఆసుపత్రి ఆభరణం చెత్త చెత్త మయ ంగా మారింది. చెట్లనుండే రాలే ఆకులు పేరు కుపోయి ఆ స్థావ రాల్లో పా ములు నివాసం చేసే పరిస్థితి ఏ ర్పడుతు ంది. అంతేకాకుండా లోపలి భాగంలో వాడి పారేసిన వ్యర్థాలు తొలగించ క పోవడం దుర్గంధ వా సనగా మారుతుంది. అత్యవసర సమయంలో రోగులు ఉపయోగించే మరుగు దొడ్లు పరిస్థితి మరి దారు ణంగా, ముఖం మూసుకోవాల్సిన స్థితి నెలకొంది. ఆసుపత్రి చుట్టూ పరిసరాలు చెత్తాచెదారాలతో నిండిపోవడంతో పాములు నివాస కేంద్రాలుగా తయారైంది. క్లీని ంగ్ విభా గానికి పీహెచ్సీలో పలు సిబ్బంది ఉన్నా వారు చేయాల్సిన పనులను చక్కబె ట్టక పీహెచ్సీ వాతావరణం అపరిశుభ్రంగా మారిపోతుంది. అక్కడ పనిచేసే వైద్యాధికా రులు కానీ వీరికి వారు నిర్వర్తించాల్సిన పనులు చేయించకపోవడంతో డ్యూటీ స మయంలో వృధా చేసి వెళ్ళిపోతున్నారు. ప్రభుత్వం మాత్రం స్వచ్ఛభారత్, స్వచ్ఛ ఆసుపత్రి, స్వచ్ఛ సర్వేక్షన్ అనే పథకాలు దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వర్తించడం లేదు. అంతేకాకుండా రాత్రి వేళ పని చేసే స్టాఫ్ నర్స్ లకు భద్రత లేకుండా పోయింది. రాత్రి వేళల్లో వారికి తోడుగా వాచ్ మెన్ ఉండకపోవడంతో ఏ సమయంలో ఏమి జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను పరిశుభ్రంగా ఉంచి, రోగులకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించి, స్వచ్ఛ ఆసుపత్రులుగా తయారు చేయాల్సిన బాధ్యత అక్కడ పనిచేస్తున్న వైద్యులపైనే ఉందన్నది సంగతి పరిగణలో తీసుకుని స్వచ్ఛ ఆసుపత్రిగా రూపు రేఖలు మార్చాలని మండల ప్రజానీకం కోరుతున్నారు.

# ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయండి

### ఎస్టి కాలనీకి చెందిన బాధితుల


మాట్లాడుతున్న ఎస్టీ కాలనీ వాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏర్పేడు మండలం కోబాకు గ్రామపంచాయతీ మిట్ట ఎస్టి ఎరుకల కాలనీ లోని తమ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ దాడికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఎస్టి ఎరుకుల కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్టి కాలనీకి చెందిన బాధితులు జి. రామసుబ్బమ్మ, జి వెంకటేశ్వర్లు, నాగయ్య మాట్లాడారు. కోబాక గ్రామపంచాయతీ మిట్టలోని సర్వేనెంబర్ 174 లో గ్రామ కంట భూమిలో సుమారు 15 కుటుంబాలు నివాసం ఉంటున్నామని తెలిపారు. ఇదే కాలనీలో గత 40 సంవత్సరాల క్రితం ఉండి ఉద్యోగు రీత్యా గ్రామం వదిలి వెళ్ళిన వెంకటయ్య కుమారుడు అరుణ్ తమ కాలనీలోని తమ స్థలాలను ఆక్రమిం చుకుంటూ తమ స్థలాన్ని కబ్జా చేసే ందుకు ప్రయత్నిస్తూ ప్రశ్నిస్తే దా డులు చేస్తున్నారని వాపోయారు. వృ త్తిరీత్యా కానిస్టేబుల్ అయిన అరుణ్ పోలీసుల దౌర్జన్యంతో గ్రామంలోకి వచ్చి దాడులు చేస్తూ భయభ్రాం తు లకు గురి చేస్తున్నారన్నారు. వారి దౌ ర్జన్యానికి భయపడి గత ఏడాదికాలంగా తమ కుటుంబం ఏర్పేడులో జీవనం సాగిస్తున్నామన్నారు. తమ ఇంటి స్థలాలను దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ ఇల్లు నిర్మాణాలు చేపడుతున్న వెంకటయ్య, అరుణ్ ఆగడాలను అరికట్టేందుకు ప్రయత్నిస్తే దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు సైతం ఈ భు ఆక్రమణను అడ్డుకున్నారని, కబ్జాదారులు వారిపై ఎదురు దాడి దిగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తమ కుటుంబాలకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఎక్కడికి వెళ్లి ఫిర్యాదు చేసినా కూడా కానిస్టేబుల్ అరుణ్ కు సహకరిస్తూ తమను అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు తమ గోడును విని తమకు న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

# నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన కొత్తపల్లి సూరి రెడ్డి


నారా లోకేషను సన్మానిస్తున్న దృశ్యం

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకుడు కొత్తపల్లి మిట్టకు చెందిన సూరి రెడ్డి, పుల్లూరు గ్రామానికి చెందిన పుల్లూరు ఎక్స్ ఎంపిటిసిలు గుర్రప్ప, గిరి వైఎస్ఆర్సిపి మండల కమిటీ లీడర్ రమేష్ గురువారం రేణిగుంట విమానాశ్రయం వద్ద టిడిపి ఇన్చార్జ్ థామస్ ఆధ్వర్యంలో టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో దాదాపు 100 మందితో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. చిత్తూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శిగా వైఎస్ఆర్సిపి పార్టీకి, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పలు కీలక పదవులలో పార్టీ, పార్టీ అభివృద్ధి కోసం కృషిచేసిన సూరి రెడ్డిని గత కొంతకాలంగా వైయస్సార్సిపి పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో పార్టీలో కొనసాగలేక తీవ్ర మనస్థాపానికి చెందిన సూరి రెడ్డి గత మూడు నెలలుగా తన రాజకీయ భవిష్యత్తు కోసం అనుచరులతో సమాలోచన జరిపారు.ఈ విషయం తెలుసుకున్న నాయకులు రాయబారాలు నిర్వహించారు. అయిన సంతృప్తి చెందని సూరి రెడ్డి గురువారం తమ అనుచరులతో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన స్థాయి శక్తుల కృషి చేస్తానన్నారు. వైసీపీకి కంచుకోటల ఉండే నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగిరేల చేస్తానన్నారు పార్టీలోకి ఆహ్వానించిన నారా లోకేష్ బాబుకి, జీడి నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ థామస్ కు, స్థానిక నాయకులకు పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు ఎస్ఆర్‌పురం మండల పార్టీ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ నాయుడు రాజశేఖర్ నాయుడు భాస్కర్ నాయుడు గురునాథం యోగేశ్వర్ నాయుడు సిద్దయ్య శెట్టి చంద్రబాబు రెడ్డి బాలాజీ నాయు డు, మహేష్, బ్రహ్మనాయుడు బసివి రెడ్డిపల్లి మోహన మురళి పుల్లూరు పుల్లూరు టి బాబు జి బాలాజీ చిన్నబ్బా నరసింహులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌తో సింగంశెట్టి


నారా లోకేషను సన్మానిస్తున్న సింగంశెట్టి సుబ్బరామయ్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను పంచాయతీ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య కలిశారు. ఈ మేరకు గురువారంనారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దేవాన్ష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నారా లోకేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్ కేశవులు, వెంకటముని, ఎల్ఐసి సురేష్ ఉన్నారు.

## తిరుపతి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు


నారా లోకేషను సన్మానిస్తున్న అరణి శ్రీనివాసులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుపతి నియోజకవర్గ జనసేన బిజెపి టిడిపి టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పష్టం చేశారు. శ్రీవారిని దర్శించుకున్న లోకేష్ ను తిరుపతి జనసేన, టిడిపి, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసలు తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి కూటమి అభ్యర్థి మా రుస్తారని వార్తలు వినిపిస్తున్న నేపథ్యంలో ఈ ప్రచారానికి నారా లోకేష్ ఫుల్ స్టాప్ పెట్టారు. తిరుపతి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులేని స్పష్టం చేస్తూ ప్రజలతో మమేకమై ప్రచారాన్ని ఉధృతం చేయాలని ఆరణి శ్రీనివాసులు కు లోకేష్ దిశా నిర్దేశం చేశారు.తిరుపతి టడిపిలో తలెత్తిన గందర గోళం త్వరలో సర్ధుమ నుగు తుందని ఆరణికి లోకేష్ భరోసా ఇచ్చారు. లోకేష్ భరోసాతో ఆరణి శ్రీనివాసులు ప్రచారం పై ఫోకస్ పెట్టారు.

## లోకేష్ ను కలిసిన నరసింహా యాదవ్ కుటుంబం


నారా లోకేష్‌ను కలిసిన నరసింహా యాదవ్ కుటుంబ సభ్యులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు నరసింహా యాదవ్ కలిశారు. ఈ మేరకు గురువారం తిరుమలలోని ఆయన బసచేసిన అతిథి గృహానికి నరసింహా యాదవ్ కుటుంబ సభ్యులు చేరుకుని మర్యాదపూర్వకంగా కలిశారు. నారా లోకేష్ వారి కుటుంబ సభ్యులను పేరుపేరునా ఆప్యాయంగా పలకరించారు. రానున్న ఎన్నికల్లో ఓటమి అభ్యర్థి విజయానికి అందరూ చూసి చేయాలని ఆయన కోరారు. టిడిపి నాయకులు కృష్ణ యాదవ్, ఉన్నారు.

## మే 2నుంచి ఏపీఆర్ సెట్ ప్రవేశ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఆర్ సెట్ 2023-24 ప్రవేశ పరీక్షలు మే 2 నుంచి 5వ తేదీ వరకు నిర్వహించినట్లు ఏపీ ఆర్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ దేవ ప్రసాద్ రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న పీహెచ్. డీ సీట్ల భర్తీకి ఏపీ ఆర్ సెట్ 2023- 24 నోటిఫికేషన్ వెలబడిన విషయం తెలిసిందే. ఈ పరీక్షలకు మార్చి 19తో దరఖాస్తు గడువు ముగిసింది. అయితే, ఈ నెల 29 వరకూ రూ. 2 వేలు అప రాధ రుసుంతోనూ, ఏప్రిల్ 6వ తేదీ వరకూ రూ. 5 వేలు అప రాధ రుసుంతో దరఖాస్తు గడవు నిచ్చారు. ఏప్రిల్ 10వ తేదీ నుంచి హాల్ టికెట్లు డౌన్ లోడ్ చేసుకోవచ్చుఅని తెలిపారు.

## క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ గురువారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణ కాంత్ పటేల్ ఆదేశాల మేరకు తిరుపతి సబ్‌డివిజన్, ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్చార్జి సీఐ జయ నాయక్, ఎస్సై రామాంజనేయులు, బిఎస్ఎఫ్ ఎస్సై జి.సి.ఘోష్ ఆధ్వర్యంలో వైకుంఠపురం నుంచి ముత్యాల రెడ్డి పల్లి, అన్నమయ్య సర్కిల్, రాయలచెరువు రోడ్డు మీదుగా రాయల్ నగర్, న్యూ మారుతి నగర్, అమరావతి నగర్, శాంతినగర్, సీతమ్మ నగర్ ప్రాంతాలలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లకు ధైర్యం కలిగించడానికి, ఓటర్లను చైతన్యవంతులు చేసేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కవాతు ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యు పోలీస్ స్టేషన్ సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థిపై అభిప్రాయ సేకరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ గురువారం తన నివాసంలో టీడీపీ శ్రేణులతో సమావేశ మయ్యారు. ఈ సమావేశంలో 50 డివిజన్ల ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థిపై అభిప్రాయం నేతల నుంచి సేకరించారు. ముఖ్య నేతలతో సమావేశమై కూటమి అభ్యర్థి స్థానికులై ఉండాలని విషయాన్ని గుర్తు చేస్తూ కూటమి అభ్యర్థి ఎవరైనా విజయానికి మనందరం కృషి చేయాలని కోరారు. కూటమి అభ్యర్థి గురించి నాయకులతో చర్చించారు. మెజారిటీ నాయకులు అభ్యర్థి స్థానికుడైతే గెలుపునకు అవకాశముంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మనందరం అధిష్ఠానం నిర్ణయాన్ని గౌరవించి పనిచేద్దామని, చెబుతూ త్వరలోనే దీనికి ఒక ముగింపు వస్తుందన్నారు. సుగుణమ్మ మాట్లాడుతూ పార్టీ శ్రేణుల అభిప్రాయాలను అధిష్ఠానానికి తెలియజేస్తామన్నారు. కూటమిలో ఏ పార్టీకి సీటు కేటాయించినా, ఎవరిని అభ్యర్థిగా ఎంపిక చేసినా పర్వాలేదని, 55 నెలల పడ్డ కష్టాన్ని మర్చిపోవాలంటే తిరుపతికి చెందిన వారైతే బాగుంటుందని అన్నారు. జరుగుతున్న పరిణామాలు జరగబోయే పరిణామాలపై గతంలో జరిగిన విషయాలను నాయకులతో ఆమె పంచుకున్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్ష కార్యదర్శులు వట్టిగుంట శంకర్ నారాయణ, మైనర్ మహేష్ యాదవ్, కంకణాలు రజనీకాంత్ నాయుడు, ఆర్పి శ్రీనివాసులు, రాజారాం, 50 డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నెల్లూరులో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలిసిన కుమ్మర యువసేన నాయకులు

**కోట, మేజర్‌న్యూస్:** నెల్లూరు రూరల్ టిడిపి అభ్యర్థి కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డిని బుధవారం ఆంధ్రప్రదేశ్ కుమ్మర యువ సేన నాయకులు కలిశారు. ఈ సందర్భంగా కుమ్మర యు వసేన రాష్ట్ర అధ్యక్షులు పెళ్లూరు సుమన్ ప్రజాపతి మాట్లాడుతూ, నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మొదటి నుండి కుమ్మరులుకు ఏ సమస్యపై కలిసినా సానుకూలంగా స్పందించి కుమ్మర్లకు అండగా నిలిచేవారన్నారు. కుమ్మర్లు రాజకీయంగా ఎదగాలనే సదుద్దేశంతో 2014 లో 22వ డివిజన్‌లో కార్పొరేటర్‌గా అవకాశం కల్పించారన్నారు. కుమ్మర పేద విద్యార్థులకు చదుకోవ టానికి ఆర్థిక సహాయం చేశారని, నెల్లూరులోని కొత్తూరులో నిర్మించిన కమ్యూనిటీ హాలుకు కూడా ఆర్థిక సహాయాన్ని అందించారని, ముందు ముందు కూడా కుమ్మర్లకు అండగా నిలబడతారనే నమ్మకంతో నేడు ఆయన్ను కలిసి మద్దతు తెలుపుతున్నామన్నారు.వచ్చే సార్వత్రిక ఎన్ని కల్లో ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి రూరల్ నియోజకవర్గంలో ఉన్న కుమ్మర్లు మద్దతు తెలపాలని సుమన్ ప్రచాపతి కోరారు. ఈ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షులు పణేష్ కుమార్ ప్రజాపతి, జిల్లా ఉపాధ్యక్షులు గద్దమడుగు రమేష్, ధనుంజయ, జిల్లా గౌరవ సలహాదారులు గుడ్లూరు వేణు, శ్రీహరి, యడవల్లి వెంకటేశ్వర్లు, మాల్యాద్రి, సుబ్బయ్య, విష్ణు మిగిలిన కుమ్మర యువసేన నాయకులు పాల్గొన్నారు.



## బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలు కలవడం చారిత్రక విజయం

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కలవడం ఒక చారిత్రక విజయమని చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి గురజాల జగన్మోహన్ చెప్పారు. గురువారం స్థానిక జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు చిత్తూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ కార్యకర్తల నాయకులు, మండల అధ్యక్షులతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాల జగన్మోహన్ మీడియాతో మాట్లాడుతూ 2014లో మూడు పార్టీలు కలిసి పోటి చేసి విజయం సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. తిరిగి 2024లోనూ అదే తరహాలో అధికారంలోకి వస్తామన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఏ ప్రాంతంలోనైనా మంచి అభ్యర్థులను ఎన్నుకుంటేనే ఆ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపితో టిడిపి పొత్తు పెట్టుకున్నారన్న అక్కసుతోనే వైకాపా మైనార్టీలకు అసత్యాలు చెబుతున్నారని ఆరోపించారు. కులాలు, మతాలతో పాటు ప్రాంతాలను విడదీయడమే వైకాపా ప్రధాన లక్ష్యమన్నారు. తిరుపతి, చిత్తూరు అభ్యర్థుల మార్పులంటూ వైఎస్ఆర్పిపి సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేసి గందరగోళం సృష్టిస్తోందన్నారు. చిత్తూరును సుందరమైన స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతానన్నారు. చిత్తూరు నగరానికి ఆసుపత్రి, యూనివర్సిటీ, ఔటర్ రింగ్ రోడ్డు, రవాణా సౌకర్యాల పెంపు, పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వరనాయుడు, మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర



సమావేశంలో మాట్లాడుతున్న చిత్తూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్

బిజెపి అధ్యక్షులు పురందేశ్వరి, జనసేన, టిడిపి పొత్తులో భాగంగా ఉమ్మడి అభ్యర్థి గురజాల జగన్మోహన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. అప్పుడే చిత్తూరు నియోజకవర్గంలో పాటు రాష్ట్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మూడు పార్టీల కొత్త కలయికతో చిత్తూరు కూటమి అభ్యర్థి గురజాల జగన్మోహన్ గెలిపించుకొని రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందన్నారు. కాగా ఈ సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యురాలు ఎన్వీ దుర్గా రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరచౌదరి, బిజెపి ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ మోహన్ నాయుడు, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బాబు, సీనియర్ నాయకులు చిట్టి బాబు, బ్రహ్మానందరెడ్డి, పార్టీ చిత్తూరు సెంట్రల్ మండల అధ్యక్షులు షణ్ముగం, బీజేవైఎం నాయకులు నవీన్ చౌదరి, రామభద్ర, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రత్యక్షదైవం సీఎం జగన్ : తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల ప్రత్యక్ష దైవంగా సీఎం జగన్మోహన్ రెడ్డి నిలిచారని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీ 175/175 స్థానాల్లో విజయకేతనం ఎగుర వేయాలని ఆకాంక్షిస్తూ వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలం కొత్తపేట గ్రామానికి చెందిన అమర్నాథ్ రెడ్డి చేపట్టిన బైక్‌యాత్ర గురువారం చంద్రగిరికి చేరుకుంది. ఈ సంద ర్భంగా చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం జగనన్న స్ఫూర్తితో తన వ్యక్తిగత చరిష్మా తో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రజల గుండెల్లో స్థానం సంపాదించారని అమర్నాథ్ రెడ్డి కొనియా డారు. ఆయన తనయుడిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చంద్రగిరి కోటపై వైఎస్ఆర్సీపీ జెండాను తప్పక ఎగురవేస్తారాని తెలియజేశారు. తిరుగులేని మెజారిటీ ఖాయమని స్పష్టం చేశారు. ఈ క్రమంలో మోహి త్‌రెడ్డి అమర్నాథ్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు. వైకాపా విజ యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో పర్యటిం చేం దుకు చేపట్టిన బైక్ యాత్ర సాహసోపేతమైందని ప్రశంసించారు. మీ బైక్‌యాత్ర విజయవంతం కావాలని మోహిత్ రెడ్డి ఆకాంక్షించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే సీఎం జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలని, ఫ్యాన్‌గుర్తుకే ఓటు వేయాలని పిలుపునిచ్చారు.

## వాహనాల తనిఖీలో కారుతో సహా పట్టుబడ్డ చీరలు

**-ఐదుగురిపై కేసు నమోదు.. -చీరలు డ్రెస్సులు కారు సీజ్ - ఎస్ఐ వెంకట నరసింహులు**

**సోమల, మేజర్‌న్యూస్:** సోమల బస్టాండ్ కూడలిలో బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఎస్ఐ వెంకట నరసింహులు తన సిబ్బందితో కలిసి ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా పుంగనూరు నుండి సోమల మీదుగా సదుం వైపు వెళుతున్న కర్ణాటక రిజిస్ట్రేషన్ కలిగిన వాహనం నిలిపి తనిఖీ నిర్వహించగా అందులో 113 చీరలు 172 డ్రెస్ మెటీరియల్ 126 లంగాలు 8 గౌన్లు మూడు బెడ్ షీట్లు ఇతర దుస్తులు గుర్తించారు. వాహనంతో సహా వాహనంలోని దుస్తులను ఐదు మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ వెంకట నరసింహులు తెలిపారు. తమిళనాడు క్రిష్ణగిరి జిల్లా బూరుగురు నుండి పీలేరుకు దుస్తులు తరలిస్తున్నట్లు పట్టుబడ్డ వారు తెలిపినట్టు ఆయన తెలిపారు. .సీఐ కృష్ణారెడ్డి గురువారం పోలీస్ స్టేషన్ కు వచ్చి చీరలను తీసుకువెళుతున్న వ్యక్తులను విచారించారు. వారి వద్ద సరైన బిల్లులు లేకపోవడం ముఖ్యంగా కారులో పీలేరు టిడిపి ఇన్చార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఫోటో కలిగిన బ్యానర్లు ఉండడం గుర్తించారు.ఐదుగురిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. పట్టుబడ్డ దుస్తుల విలువ ఒక లక్ష 15 వేల రూపాయలు, లక్ష రూపాయలు కారు విలువ ఉంటుందని ఎస్ఐ తెలిపారు. కాగా నాకాబందీలో పోలీసు సిబ్బంది పజురుల్ల , రిజ్వాన్ చెంగల రాయప్ప ,హెడ్ కానిస్టేబుల్ బాల సుందరం పాల్గొన్నట్లు తెలిపారు.



## ఏప్రిల్ 17 నుండి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు వైభవంగా జరుగనున్నాయి. ఏప్రిల్ 16వ తేదీ సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఇందులో భాగంగా ఏప్రిల్ 17వ తేదీ ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు శ్రీ కోదండ రామస్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 23వ తేదీ ఉదయం 10 నుండి 11.30 గంటల వరకు శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తారు.రూ.750 చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఉరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ ఉదయం 9 నుండి 10.30 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు స్నపన తిరుమంజనం, ఉదయం 10.30 నుండి 11 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు ధ్వజావ రోహణముతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. ఏప్రిల్ 26వ తేదీ ఉదయం 9 నుండి 10.15 గంటల వరకు శ్రీ రామపట్టభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టు, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో హరికథలు, భజనలు, సంగీత కచేరీలు నిర్వహించనున్నారు.


వెంకన్న గోవులకు దాతల దాతృత్వంతో వరిగడ్డి పంపిణీ చేసిన దృశ్యం

## సూర్య వార్తకు స్పందన
# గోవులకు 10 ట్రాక్టర్ల వరిగడ్డి పంపిణీ

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలిగిరి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత కలిగిరి వెంకటేశ్వర స్వామి వారి గోమాత ఆత్మఘోషపై సూర్య పత్రికలో ప్రచురించిన వార్తకు స్పందించి గత వారం రోజులుగా ఇప్పటివరకు సుమారు 10 లోడ్ల వరి గడ్డి దాతల దాతృత్వంతో వెంకన్న గోవులకు అందించారు. వీరిలో కలికిరి కొండ ఆలయ మాజీ చైర్మన్ ఈశ్వర్ ప్రసాద్, పూతలపట్టు మండలం రామాపురం గ్రామానికి చెందిన ఏకాంబరం నాయుడు, లింగాపురం గ్రామానికి చెందిన పురుషోత్తమ నాయుడు, త్యాగరాజులు వెంకన్న గోవులకు వరిగడ్డి వితరణగా అందించారు. ఇలా సుమారు 10 లోడ్లకు పైగా గోవులకు వరిగడ్డి వితరణగా అందిందని ఆలయ ప్రధాన అర్చకులు ఆర్వాసుదేవాచారి శర్మ, దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల నాయకులపై అక్రమ కేసు కొట్టివేతే



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వంలో శ్రీవేంకటే శ్వర విశ్వవిద్యాలయం 2017 సంవత్సరం రిజిస్ట్రార్ గా వ్యవహ రించిన ప్రొఫెసర్ ఎమ్.దేవరాజుల నాయుడు అనేక అవినీతి, అక్రమా లకు పాల్పడ్డారు. వారి అవినీతి అక్ర మాల పైన ఎస్వీ యూనివర్సిటీలో వైఎస్ఆర్ విద్యార్థి విభాగం, ఎఐఎస్ ఎఫ్, ఎన్ఎస్‌యుఐ సంఘాల ఆధ్వర్యంలో నిరవధికంగా నెల రోజుల పాటు తీవ్రంగా బంద్‌లు, బాయికాట్లు నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో వైసిపి విద్యార్థి నాయకులు వి.హరిప్రసాదరెడ్డి, పోతు మురళీధర్, పి.హేమంత్ కుమార్ రెడ్డి, డిజె సుధీర్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు శివారెడ్డి, చలపతి, శశి, ఏఐవైఎఫ్ కత్తి రవి, ఎన్ఎ స్‌యుఐ అమృతేజ, వసీంఅక్రంతో పాటు మొత్తం 21 మందిపైన అక్రమంగా ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని కేసు నమోదు చేశారు. ఏడు సంవత్సరాలుగా ఈ కేసును విచారించిన తిరు పతి 4వ ఏడిజె న్యాయస్థానం గురువారం కేసును కొట్టివేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు గత ప్రభుత్వా అవినీతి అక్రమాలపైన సాధించిన ఘన విజయంగా వర్షం వ్యక్తం చేశారు.

## తిరుమూరుకు నేడు నారా భువనేశ్వరి రాక



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తిరుమూరు గ్రామానికి టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, నారా భువనేశ్వరి శుక్రవారం రానున్నారు. నారా చంద్రబాబు నాయుడు స్కిల్ స్కామ్ కేసులో అరెస్టు అయినప్పుడు తీవ్ర మనోవేదన గురై తిరుమూరు గ్రామానికి చెందిన పిడుగు వెంకటేశ్వర్లు రైతు గుండెపోటుతో మృతి చెందాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చేందుకు నారా భువనేశ్వరి వస్తున్నారని టీడీపీ నాయకులు తెలిపారు. మృతుడు వెంకటస్వామి టిడిపి ఆవిర్భావం నుండి ఆ పార్టీ అభిమాని, కార్యకర్తగా ఉన్నారని తెలిపారు.

# ఆశ వర్కర్లపై అధిక పనిభారం తగదు

- వేధింపులు అరికట్టేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి
- ఏపీ ఆశ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** ఆశ వర్కర్లు అంటే స్వచ్ఛంద ఆరోగ్య కార్యకర్తలని, నిర్బంధ ఆరోగ్య కార్యకర్తలు కాదని వారిపై కొంతమంది మెడికల్ ఆఫీసర్లు, సచివాలయ ఏఎన్ఎంలు పెత్తందారి ధోరణితో బెదిరింపులకు, వేధింపులకు పాల్పడుతున్నారని తక్షణం వారు తమ తీరు మార్చుకోవాలని, డిఎం అండ్ హెచ్ఓ స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఆశ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) గౌరవాధ్యక్షులు రాయపనేని హరికృష్ణ కోరారు. తిరుపతి జిల్లా కార్యాలయంలో జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి (డిఎంఅండ్‌హెచ్ఓ) శ్రీహ రి, డాక్టర్ శ్రీనివాస్‌తో ఎపి ఆశా వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు అనుబంధం) గౌరవాధ్యక్షులు కామ్రేడ్ రాయపనేని హరికృష్ణ, ఐఎఫ్టియు తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆశా నాయకురాళ్ళు సుమారు ఒకటిన్నర గంట పాటు ఆశ వర్కర్ల సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా రాయపనేని హరికృష్ణ మాట్లాడుతూ నిత్యం రాసే రికార్డులకు ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని అయితే అధికారులు మాత్రం రికార్డ్స్ ఆశ వర్కర్లకు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఆశా వర్కర్లు తమ సొంత డబ్బుతో రికార్డులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఆశా వర్కర్లు అంటే చాలా చులకన భావం కొందరు అధికారులకు ఉందని, కనీస గౌరవం లేకుండా మాట్లాడటం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆశ వర్కర్లకు కొన్ని పరీక్ష కేంద్రాల్లో విధులు కేటాయించారన్నారు. అయితే వారికి రవాణా చార్జీలు కూడా ఇవ్వడం లేదని ఇవి ఆశా వర్కర్లపై మరింత ఆర్థిక భారాన్ని మోపినట్లు అవుతుందన్నారు. వెంటనే వారికి ఇబ్బందులు ఎదురవకుండా చూడాలని ఆయన కోరారు. ఐఎఫ్టియు తిరుపతి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కొందరు అధికారులు ఆశావర్కర్లకు సంబంధం లేని పనులను చెబుతూ వేధింపులకు గురి చేస్తున్నారని వివరించారు. ఆశ వర్కర్లను సచివాలయంలో ఉండాలని చెప్పడం, సంతకాలు చేయాలనడం జరుగుతుందన్నారు ఇది ఆశాలు చేయాల్సినవి కావన్నారు. ఆశ వర్కర్ల కుటుంబ సభ్యులకు ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే, ఇతరత్రా కుటుంబ పనులుకు సెలవులు పెట్టుకోవడానికి కూడా వీలు లేదంటూ బెదిరింపులకు దిగుతున్నార న్నారు. ఆశాలు తమ డ్యూటీ పనులు మాత్రమే చేయాలని డాక్టర్ శ్రీహరి స్పష్టంగా చెప్పారు. పరీక్షల సందర్భంగా పని చేస్తున్న ఆశా లకు ట్రాన్స్పోర్ట్ చార్జీలు చెల్లించాలని జిల్లా విద్యా శాఖ అధికారిని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ తప్పక చెల్లించేలా చూస్తామన్నారు. ప్రతి రోజూ సచివాలయంలో 3 నుంచి 5 వరకు ఉండవసరం లేదన్నారు. సంతకాలు చేయాల్సిన ( అటెండెన్స్) అవసరం లేదని స్పష్టం చేశారు. దీంతోపాటుగా ఆశవర్కర్లకు సంబంధించి అనేక విషయాలు చర్చించారు. ఈ చర్చల్లో ఏపీ ఆశ వర్కర్స్ ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యదర్శి ఆర్.రాణి,కోశాదికారి రేఖ, నాయకులు కవిత, నందిని, శాంతి సుజాత, తులసి,భారతి, రామాంజులు, ప్రసన్న, ఉషా, పద్మ, జ్యోతి, నిర్మల, ప్రమీల, వరలక్ష్మి ఉన్, మునీశ్వరి, లక్ష్మి, సరస్వతి, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మనవడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా



మండల అధ్యక్షులు బాబు నాయుడు ఆధ్వర్యంలో గురువారం నాడు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి తమ ప్రియతమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మనవడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా అన్న క్యాంటీన్ నందు పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం తమకెంతో ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరి ఆశీర్వచనాలతో దేవాన్ష్ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ భవాని చంద్రశేఖర్, తెలుగుదేశం మండల మాజీ అధ్యక్షులు హేమాంబార్ గౌడ్, భానుమూర్తి, సర్పంచ్ గోపాల్, జనసేన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోహిత్‌ను ఎమ్మెల్యేగా ఆదరించండి...

- జగనన్నను మరోసారి సీఎంగా చూద్దాం
- మీతోనే మీ మోహిత్' కార్యక్రమంలో చెవిరెడ్డి మంజుల



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** "జగనన్న పాలనలో ప్రజలు అందరికీ చెప్పలేనంత మేలు జరిగింది. రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వారి ఇంటికి చేర్చిన ఘనత ఒక్క జగనన్నకే దక్కుతుందని చెవిరెడ్డి మంజుల అన్నారు. గురువారం పనపాకం పంచాయతి లోని పనపాకం పేట, పనపాకం హెచ్ డబ్ల్యూ, అరిగిలవారిపల్లెలో గడపగడపకు ప్రచారం కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలిపించాలని కోరారు. ఆమె మాట్లాడుతూ అడగకుండానే అన్నీ చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయునిగా ఎన్నికల బరిలో నిలిచిన మోహిత్‌ని నిండు మనస్సుతో ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఆదరించాలని.. ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పల్లెల్లో అభివృద్ధి పనులు పరుగు పెట్టిస్తారు. అంటూ చెవిరెడ్డి మంజుల విన్నవించారు. మండలంలోని పనపాకం పంచాయతీలో 'మీతోనే..మీ మోహిత్ ' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరించి మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించేందుకు ముందుకు రావాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ. 978 కోట్లతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో ఆనందంగా గడిపే చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి వ్యక్తిగతంగా చేసిన సేవ రెట్టింపు ఉత్సాహం నింపిందన్నారు. ప్రతి గడపలో చెవిరెడ్డి మంజుల చేస్తున్న అభ్యర్థనకు మహిళలు స్పందిస్తూ తప్పకుండా మోహిత్‌ను ఆశీర్వదిస్తామని, కరోనా సమయంలో తమకు చేసిన సాయం ఎన్నటికీ మరవ లేమని ఎమ్మెల్యే చెవిరెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. ఎన్నికల ప్రచారంలో మోహిత్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పెద్ద ఎత్తున ప్రజలు స్వచ్ఛందంగా చెవిరెడ్డి మంజుల వెంట ప్రతి ఇల్లు తిరుగుతూ కరపత్రా లను పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, వైఎస్ ఎంపిపి వెంకటరత్నం, మండల పార్టీ అధ్యక్షులు మస్తాన్, అగరాల దేవారెడ్డి, నర్సింగాపురం సింగల్ విండో బ్యాంక్ చంద్రమౌళి రెడ్డి,జూపార్కు డైరెక్టర్ మణియాదవ్, పానేటి చెంగల్రాయులు, వరలక్ష్మి, స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలంటీర్‌ను విధుల నుండి తొలగింపు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గుడిపాల మండలం రామ భద్ర పురం క్లస్టర్-5 వాలంటీర్ పి.రోహిత్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన కారణంగా విధుల నుండి పూర్తిగా తొలగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న డిఐఓ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మను చిత్తూరు జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ రవిరాజు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి, ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి సాదర స్వాగతం పలికారు. ఆయనకు దగ్గరుండి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలు అం దించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్, ఈఓతో పాటుగా ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కలసికట్టుగా పని చేద్దాం.. టీడీపీని గెలిపిద్దాం



**కోట, మేజర్‌న్యూస్:** మండలం పరిధిలోని తిమ్మనాయుడుపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేస్తూ కరపత్రాలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ గూడూరు అసెంబ్లీ నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి పాశం సునీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. టిడిపి శ్రేణులు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజల ముందుకు తీసుకెళ్లి చంద్రబాబు నాయకత్వాన్ని బలోపేతం చేద్దామని సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం టిడిపి జనసేన బిజెపి కూటమి ముందుకొచ్చిందని చెప్పారు. వైకాపా ప్రభుత్వ అరాచక పాలనను సాగనంపేందుకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ్ రెడ్డి, టిడిపి రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి, తిరుపతి జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, తిరుపతి జిల్లా కార్యదర్శి తూపిల్లి రాధాకృష్ణారెడ్డి, వాకా విజయభాస్కర్ రెడ్డి, తీగల సురేష్ బాబు, షేక్ సంసుద్దీన్ , బీసీ నాయకులు కందల బాలకృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ నాగభూషణం, పల్లెమల్లు వెంకట కృష్ణారెడ్డి, లక్కు రఘునాథరెడ్డి, కోకర్ల మధు యాదవ్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు శ్రీహరి, మురళి ,అనూక్, మరి పోలయ్య ,మద్రి అనిల్, తల్లం శ్రీనివాసులు, నందన్ మోహన్ టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అప్రమత్తంగా వ్యవహరించండి



**సోమల, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల దృశ్య అందరూ అధికారులు విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ నాగరాజ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లె సచివాలయంలో అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాలు, మౌలిక వసతులు, ఓటర్ల జాబితా తదితర వాటిపై దిశా నిర్దేశం చేశారు. ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ సుబుక్తుల్లా, వీఆర్వో మురళి, పంచాయతీ కార్యదర్శులు మసూదా బేగం,లలితమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** డివిజన్ పరిధిలోని కలవకొండ గ్రామ పరిధిలో జిరగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం సాయంత్రవ ఐదు గంటల సమయంలో చింతవరం వైపు నుంచి మోటార్ సైకిల్‌పై ముగ్గురు యువకులు గూడూరుకు వెళుతూ కలకవకొండ గ్రామం వద్దముందు వెళుతున్న టిప్పర్‌ను దాటుకుని ఎదురుగా వస్తున్న మరో టిప్పర్ ఢీకొన్నట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకుని అక్కడ వచ్చిన సాగరమాల అంబులెన్స్ రావడం ఆలస్యం కావడంతో రహదారి గుత్తేదారు తన వాహనంలోనే క్షతగత్రుడిని ఆసుపత్రకి తరలించారు.



సమాచారం తెల్సుకున్న చిల్లకూరు ఎస్ఐ అంజిరెడ్డి సంఘటనా స్థలికి చేరుకుని స్థానికుల నుంచి సమాచారం సంఘటన వివరాలు తెల్సుకున్నారు. గాయపడ్డ యువకుడిది గూడూరు రెండవ పట్టణ పరిధిలోని దివిపాళెం గ్రామం తెల్సింది. గూడూరులో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కుప్పంలో భరత్ అన్నను ఎమ్మెల్యేగా గెలిపిస్తాం

### - 14 మంది వలంటీర్లు ఉద్యోగానికి రాజీనామా...

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** చదువుకుని పేదరికంతో ఉన్నటువంటి నిరుద్యోగ యువతకు వాలంటీర్ వ్యవస్థ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాన్ని కల్పించి, వారు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ప్రతి సంక్షేమ పథకం పేదవారికి అందే విధంగా వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తికి ఈరోజున ఎన్నికల సమయంలో తమ సహాయాన్ని అందించలేకపోతున్నామని ఆవేదన వ్యక్తపరుస్తూ వాలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. ఇందుకు గల ముఖ్య కారణం ఎన్నికల సందర్భంగా ఎన్నికల కమిషన్ వారి ఉత్తర్వులు మేరకు వలంటీర్‌గాని, మరే ఇతర సచివాలయ ఉద్యోగులుగాని ఎన్నికల ప్రచారంలో పాల్గొనకూడదని తెలపడంతో మండలంలోని కుప్పిగానిపల్లి పంచాయతీకి సంబంధించిన 14 మంది వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి తమ రాజీనామా పత్రాన్ని ఎంపీడీవోకి అందించారు. అనంతరం కుప్పిగాని పల్లి పంచాయతీ సర్పంచ్ రామ్మూర్తి ఆధ్వర్యంలో వారందరూ కూడా కుప్పం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్నటువంటి కెఆర్‌జె భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకునేంతవరకు రామ్మూర్తి వెంట ఉంటామని వారు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మూర్తి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న మొదటి రోజునుంచే ప్రతి పేద వాడి గుండెల్లో ఉన్నారని, అలాంటి వ్యక్తికి ఎవరు కూడా మోసం చేయాలని తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ మెజారిటీతో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ఈరోజు తమకు అన్నం పెట్టిన జగన్మోహన్ రెడ్డికి సేవలు అందించాలని ఉద్దేశంతో ఎన్ని అవాంతరాలు ఎదురైనా వలంటీర్లు ముందుకు వచ్చి ఎన్నికల ప్రచారంలో తమ వెంట నడవడం తనకు ఎంతో బలంగా ఉందని , అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమైందన్నారు.



# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుకే సాధ్యం

### - డాక్టర్ థామస్ లక్ష మెజార్టీ ఇద్దాం
### - ఇంటింటా ప్రచారంలో తెలుగుదేశం పార్టీ నేతల పిలుపు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** అభివృద్ధి సంక్షేమం చంద్రబాబుతోని సాధ్యమవుతుందని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. కార్వేటి నగరం మండలం సురేంద్ర నగరం పంచాయతీలో రెడ్డి ఇండ్లు, దళితవాడ, అరుంధతివాడ, గ్రామాల్లో బాబు షూరిటీ, భవిష్యత్ గ్యారెంటీ, కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ చేపట్టే అభివృద్ధి సంక్షేమ పథకాలు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఓట్లు వచ్చిన యువకులు తెలుగుదేశం పార్టీ కండువాను వేసుకొని మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య రాష్ట్రంలో ఎక్కువగా ఉందని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్య తీరుస్తారని చెప్పడంతో నూతనంగా ఓట్లు వచ్చిన యువకులు తెలుగుదేశం పార్టీకి మద్దతు తెలుపుతామని ఆయన తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలలో మాజీ ముఖ్యమంత్రి, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు ముఖ్యమంత్రి చేయాలన్నారు. అనంతరం కార్యకర్తలతో గ్రామస్తులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ సమస్య తీరుస్తామని, నిరుద్యోగ భృతి, ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం, విద్యార్థులకు పాఠశాల చదవడానికి 15,000 ఆర్థిక సహాయం, బీసీలకు 50 సంవత్సరాలు పైబడిన వారికి పింఛన్ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ఇంటింటా వివరించారు. ప్రత్యేకించి బీసీ డిక్లరేషన్ గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ విజ్ఞతతో నియోజకవర్గ అభివృద్ధి కోసం తపించే చంద్రబాబుకే ఓట్లు వేయాలని కోరారు. ప్రతి ఇంటికి వెళ్లడంతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి, డిఎల్‌డిఏ మాజీ చైర్మన్ తిరుమలనాద, రాష్ట్ర రైతు కార్యనిర్వ కార్యదర్శి జనార్దన్ రాజు, నిధి, దామోదరం, లక్ష్మణ్ రాజు, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణ యాదవ్, పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్, రాష్ట్ర బిజెపి నాయకురాలు నిషిత సురేంద్ర రాజు, బిజెపి జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య ...పోలీసులే కారణమంటున్న కుటుంబీకులు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రెవెన్యూకి సంబంధించి ఒకేసుపై విచారణ నిమిత్తం వెదురుకుప్పం పోలీసులు చంద్రశేఖర్‌ను తీసుకురావడంతో అవమానంగా భావించిన చంద్రశేఖర్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబీకులు ఆరోపించారు. మృతుని కుమార్తె మీనా, భార్య సంపూర్ణమ్మ వివరాల మేరకు వెదురుకుప్పం మండలం మద్రిమాకుల కండ్రిగ గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌కు అదే గ్రామంలోని శారదల మధ్య ఆస్తి తగాదాలు ఉండేవి. దీనిపై శారద వెదురుకుపం పోలీసులకు చంద్రశేఖర్ పై ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు గురువారం ఎస్సై వెంకటేశ్వర్లు విచారణ నిమిత్తమై ఇద్దరు కానిస్టేబుళ్లను ఆ గ్రామానికి పంపడం జరిగింది. ఆ గ్రామానికి చేరుకున్న పోలీసు కానిస్టేబుళ్లు చంద్రశేఖరును దబాయించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు వారు పోలీస్ స్టేషన్ ఎదుట ఆరోపించారు. దీనిని అవమానంగా భావించిన చంద్రశేఖర్ గురువారం మధ్యాహ్నం భోజనం చేసి తిరిగి వస్తానని పోలీసులకు చెప్పి వెళ్లడం జరిగిందని, తాను పరువుగా బతుకుతున్న వ్యక్తిగా భావించి పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దీనిని గమనించిన కుటుంబీకులు వైద్య నిమిత్తం తిరుపతికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు.

దీనికంతటికి ఫిర్యాదుదారురాలు శారదకి పోలీసులు సహకరించారని మృతుని కుమార్తెలు భార్య, గ్రామస్తులు పోలీస్ స్టేషన్ ఎదుట మృతదేహాన్ని ఉంచి న్యాయం చేయాలని కోరారు. విషయం తెలుసుకున్న పుత్తూరు డిఎస్పి మూర్తి, కార్వేటినగరం సిఐ సత్తిబాబు వెదురుకుప్పం పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. మృతుని బంధువులు న్యాయం జరిగే వరకు శవాన్ని బయటకు పంపరాదని పట్టుపట్టారు. డీఎస్పీ విచారణ జరిపి న్యాయం చేస్తానని కుటుంబీకులకు చెప్పారు.



పోలీస్ స్టేషన్లో మృతదేహం వద్ద రోధిస్తున్న కుటుంబీకులు,
న్యాయం జరగాలంటూ డీఎస్పీని కోరుతున్న మృతిని కుటుంబీకులు

# ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్రే కీలకం

**- పీఓ డైరీ, ఇతర పత్రాలు ఎప్పటికప్పుడు ప్రిసైడింగ్ అధికారులు నమోదు చేయాలి**
**- పక్కాగా ఎన్నికల నిర్వహణ చేయాలి - కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.లక్ష్మీ శ**

**తిరుపతిఎడ్యుకేషన్, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు వారికి కేటాయించబడిన ఎన్నికల విధులను ఎంతో పకడ్బందీగా, పూర్తి అవగాహనతో పీ.ఓ హ్యాండ్ బుక్ మేరకు, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డా. జి.లక్ష్మీ శ అన్నారు. గురువారం జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో ప్రిసైడింగ్ అధికారులకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఆన్ హ్యాండ్ శిక్షణ కార్యక్రమం జిల్లా యంత్రాం గం నిర్వహించగా తిరుపతి శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ కళాశాల ఆడిటోరియం నందు చంద్రగిరి నియోజక వర్గ పరిధిలోని పీ.ఓ, ఎ.పీ.ఓలకు జరుగుతున్న శిక్షణ కార్యక్ర మాన్ని కలెక్టర్ ముందుగా పరిశీలించి దిశా నిర్దేశం చేసిన అనంతరం తిరుపతి నియో జక వర్గానికి సంబంధించిన పీఓ, ఏపీఓ లకు శిక్షణ జరుగుతున్న కచ్చపి ఆడిటోరి యం నందు పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లోక్ సభ, శాసనసభ ఎన్నికల నిర్వహణలో పిఓల పాత్ర చాలా కీలకమని, ఎప్పటిక ప్పుడు ఎన్నికలు కొత్తగా చూడాలని, ఈ సారి ఎన్నికల్లో పలు కొత్త అంశాలు సూచనలు ఉన్నాయని, పూర్తిగా పీ.ఓ హ్యాండ్ బుక్ చదివి అవగాహన కలిగి ఉండాలి అని, అప్పుడు మా ఎన్నికల నిర్వహణ సులువు అవుతుందని అన్నారు. కేంద్ర ఎన్ని కల కమిషన్ మార్గదర్శకాల మేరకు మాత్రమే పోలింగ్ కేంద్రంలో పీఓలు విధులు నిర్వహించాలన్నారు. ఉదయం 5.30 గంటలకు మాక్ పోలింగ్ నిర్వహించి రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఈ ప్రక్రియను ఉదయం 6.45 గం.లలోపు పూర్తి చేయాలని అన్నారు. మాక్ పోల్ జరపకుండా పోలింగ్ ప్రారంభించకూడదని, ఉదయం 7 గంటల కల్లా పోలింగ్ ప్రారంభించాలన్నారు. పీఓ డైరీ, ఇతర పత్రా లు ఎప్పటికప్పుడు పీఓలు నమోదు చేయాలనీ సూచించారు. 17 (సి)ని రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందజేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే సంబంధిత సెక్టార్ అధి కారికి, రిటర్నింగ్ అధికారికి తెలియ చేయాల న్నారు. ఈవిఎం పోలింగ్ కేంద్రాలలో సమస్యలు ఉంటే సెక్టోరియల్ అధికారికి తెలియజేయాలన్నారు. విధులు కేటాయిం చబడిన నియోజకవర్గంలో ఆర్.ఓ ఆధ్వ ర్యంలో రెండో విడత శిక్షణ ఇవ్వడం జరు గుతుందన్నారు. పిఓలు, ఏపీఓలు, ఇతర పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి డిస్ట్రి బ్యూషన్ కేంద్రం నుండి ఈవిఎంలను పోలింగ్ సమాగ్రిని తీసుకెళ్లేటప్పటి నుండి తిరిగి ఈవీఎంలను రిసెప్షన్ కేంద్రంలో అప్పగించే వరకు బాధ్యతగా అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. ఈసిఐ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల విధులు వేయడం జరిగిందన్నా రు. మీ అందరి సురక్షితం మా బాధ్యత అని, సమష్టిగా మనమందరం కలిసి మన జిల్లాలో సాధారణ ఎన్నికలు 2024 లను విజయవంతం చేద్దామని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలపై 16 వీడియోలు ఉన్నాయని రిఫరెన్స్ కోసం వాటిని చూడాలని సూచిం చారు. ఈఆర్ఓ తిరుపతి అదితి సింగ్ మాట్లాడుతూ హ్యాండ్స్ ఆన్ శిక్షణ ఇవ్వడం వలన ప్రతి ఒక్క ప్రిసైడింగ్ అధికారికి పూర్తి అవగా హన వస్తుందని, ఎంతో అప్రమత్తంగా విధులు నిర్వర్తించాల్సిన అవస రం ఉందన్నారు. ఎన్నికల విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటా యని, బాధ్యతగా పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్ జీఎం స్మార్ట్ సిటీ తిరుపతి చంద్రమౌళి, ఎస్డిసి మురళి పిఓల యొక్క పోలింగ్ నిర్వహణ బాధ్యతల గురించి విశదంగా శిక్షణ ఇచ్చారు. టెండర్ ఓట్, ఛాలెంజింగ్ ఓట్ తదితర అంశాలపై వివరించి, పలు ఫార్మాట్లపై ఆన్ హ్యాండ్ శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నోడల్ అధికారులు ప్రతాప్ రెడ్డి, బాల కొండయ్య తదితర అధికారులు పీఓలు, ఎపిఓలు పాల్గొన్నారు.



## ఎలాంటి సంఘటనలకు ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు**



**చిత్తూరుకలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎంసీసీ వైలేషన్ జరగకుండా ఇంప్లి మెంటేషన్ చేయాలని జిల్లా జాయిం ట్ కలెక్టర్ చిత్తూరు నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం జేసీ క్యాం ప్ కార్యాలయం నుండి నియోజక వర్గాల పరిధిలో ఎంసీసీ వైలేషన్, ఇతర అంశాలపై ఆర్ఓలు, ఏఆర్ఓ లు, ఏఈ ఆర్ఓలు, వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడ కూడా ఎంసీసీ వైలేషన్ జరగకూడదని సంబందితా ఆర్ఓలను ఆదేశించారు. గ్రామస్థాయిలో రాజ కీయ పార్టీలకు సంబంధించి బ్యానర్లు పెక్సీలు కటౌట్స్ ఉంటే వెంటనే తొలగించాల న్నారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రచారాలు, ర్యాలీలు, సమావేశాలు మొదలు పెట్ట డం జరిగిందని, వారు ఆర్ఓల నుండి పర్మిషన్ పొందిన్నారో లేదో అని సంబంధిత టీమ్స్ పరిశీలించాలన్నారు. పర్మిషన్ల కోసం దరఖాస్తులు చేసుకున్న అందరికి వెంటనే పర్మిషన్‌లు ఇవ్వాలని సంబంధిత నోడల్ అధికారులు ఆదేశించారు. ప్రతిది వీడియో కవరేజ్ చేయించాలని, వీడియో గ్రాఫర్ అందుబాటు లేనిచోట మొబైల్ ఫోన్ తో వీడియోలు తీసి సంబందితా ఆర్ఓకు పంపించాలన్నారు. అంగన్వాడీ, ఆశ వర్క ర్లు ఆర్పీలు, వలంటీర్లు రాజకీయ పార్టీ నాయకుల వెంట ర్యాలీల లో,ప్రచార కార్య క్రమాలలో పాల్గొనకుండా చూడాలని, ఎవ్వరైనా పాల్గొంటే వారిని వెంటనే సస్పెండ్ చేస్తామన్నారు. ఎన్నికల విధులకు సంబంధించి ఎలాంటి వారికి మినహాయింపు ఉండదన్న విషయాన్ని ఏఈఆర్ఓలు తెలియజేయాలన్నారు. ఇంకా కొందరు ఎన్నికల విధుల్లో పూర్తిగా పాల్గొనడం లేదని అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుం టామన్నారు. అధికారులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అనుగుణంగా వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. క్లెయిమ్స్ పెండింగ్ లేకుండా చూడాలని బెహ్యాండ్స్ సంబంధించి ఏడురోజుల్లో పూర్తిచేయాలని జెడ్పీ సీఈఓను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి.పుల్లయ్య, డిప్యూటీ కలెక్టర్ శివయ్య, జడ్పీ సిఈఓ, డిఎల్‌డిఓ. రవికుమార్, వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనసేన మాటే మాకు వేదం

**- ఉమ్మడి కూటమి అభ్యర్థి అరణి గెలుపుకు మేము సిద్ధం**
**- నాగబాబు సమావేశంలో తిరుపతి జనసేన నేతలు**

**తిరుపతిఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పిన మాటే తమకు వేదమని జనసేన తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య నేతలు స్పష్టం చేశారు. గురువారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పవన్ ఆదేశాల మేరకు పార్టీ ప్ర ధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, తిరు పతి జనసేన ముఖ్యనేతలతో సమావేశం అయ్యారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాటే తమకు వేద మని ఆయన నియమించిన తిరుపతి జనసేన, బిజెపి టిడిపి ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులును అత్యధిక మెజారిటీతో గెలిపించి అధినేతకు కానుకగా ఇస్తామని స్పష్టం చేశారు. అలాగే రాయలసీమలో ఉమ్మడి అభ్య ర్థులను గెలిపించి తమ సత్తాను చాటుకునే విధంగా రానున్న ఎన్నికల్లో అభివృద్ధి గెలుపు కోసం కృషి చేస్తా మని తెలిపారు. రాష్ట్రంలో దుష్ట పాలనను పారదోలేం దుకు బిజెపి టిడిపిలతో కలసి కూటమి ప్రభుత్వా న్ని ఏర్పాటు చేసేందుకు తమ అంత సిద్ధంగా ఉన్నామ న్నారు. ఈ సమావేశంలో కన్ఫ్లిక్ట్ మానేజ్మెంట్ హెడ్ అజయ్ కుమార్, కోశాధికారి రత్నం, తిరుపతి నియోజ కవర్గ ముఖ్య నేతలు కిరణ్ రాయల్, వీర మహిళలు జిల్లా నాయకులు ఉన్నారు.



ఎన్నికల కోడ్ అమలుపై సిబ్బందికి దిశా నిర్దేశం చేస్తున్న ఏఆర్వో, కమిషనర్ డా. జె.అరుణ

## క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించండి

**- అధికారులకు ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఆదేశం**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలో ఎన్నికల కోడ్ అమలుపై క్షేత్రస్థాయిలో మరోసారి క్షుణ్ణంగా పరిశీలన చేపట్టాలని ఏఆర్వో, కమిషనర్ డా.జె.అరుణ అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక కార్యాలయంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమ లుపై ఎంసీసీ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ, లా అండ్ ఆర్డర్ బృందాలతో ఏఆర్వో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఏఆర్వో, కమిషనర్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎన్నికల కోడ్ అమలుతీరును పక్కాగా తనిఖీ చేయాలన్నారు. ప్రధానంగా ప్రభుత్వ భవనాలు, శిశివిహార్లు, నైట్ సెంటర్లు, పెట్రోల్ బంకులు, దేవాలయాలు, బ్యాంకులు, టెలిఫోన్, తపాలా, కార్యాల యాలు తదితర ప్రాంతాల్లో ఎలాంటి రాజకీయపరమైన పోస్టర్లు బ్యానర్లు లేకుండా చూడాల న్నారు. రోజువారి రిపోర్టులను సకాలంలో, సక్రమంగా అందించాలని ఆదేశించారు. క్షేత్రస్థా యిలో జరిగే సంఘటనలను, తీసుకునే చర్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి , మేనేజర్ ఉమామహేశ్వర్ రెడ్డి, ఏసీపీ రామకృ ష్ణుడు, ఇన్చార్జి ఎంహెచ్వో చిన్నయ్య, సీఎంఎం గోపి, డీఈలు రమణ, వెంకట ప్రసాద్ ఎంసీసీ, ఆర్వో గోపాలకృష్ణ వర్మ, ఎఫ్ఎస్టీ, వీఎస్టీ, లా, ఆర్డర్ బృందాల్లోని అధికారులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు టీడీపీ నేతల సత్కారం



**తిరుపతి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీవారి దర్శనార్థం కుటుంబ సమే తంగా తిరుమలకు విచ్చేసిన తెలు గుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను తిరు పతి టీడీపీ నేతలు గురువారం అతిథి గృహం నందు మర్యాద పూర్వకంగా కలిశారు.లోకేష్ తి రుమల పర్యటనలో భాగంగా తిరుపతి టీడీపీ ముఖ్య నేతలు ఊకా విజయ్ కుమార్, జేబి. శ్రీనివాస్, పులిగోరు మురళి, మహేష్ యాదవ్ తదితరులు గురువారం లోకేష్‌ను కలిసి శ్రీవారి ప్రతిమను అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతిలో నెలకొన్న రాజకీయ పరిణామాల గురించి వారు లోకేష్‌కు వివరించారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే కార్యాచరణను తెలియజేస్తామన్నారు.

## హై సెక్యూరిటీ సర్టిఫికెట్లను వినియోగించాలి : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** వార్డు సచివాలయాల ద్వారా అందించే వివిధ సర్వీ సులకు సంబంధించి వినియోగించే హైసె క్యూరిటీ సర్టిఫికెట్లను కమిషనర్ డా. జె.అరు ణ పంపిణీ చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియ మావళి అమలులో ఉన్న నేపథ్యంలో రాజకీ య పరమైన లోగోలు లేకుండా ఉన్న హై సెక్యూరిటీ సర్టిఫికెట్లను వినియోగించాలన్నా రు. కార్యక్రమంలో మేనేజర్ ఉమామ హేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# గత మహంత్ నిర్లక్ష్యంతో భూ ఆక్రమణలు

- సిబ్బందిని బంధించి దాడికి పాల్పడడం సరికాదు
- మఠం భూ మాఫియాకి ప్రధాన సూత్రదారి నవీన్
- మఠం భూములలో భవనాలను కూల్చేందుకు రంగం సిద్ధం
- మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు వెల్లడి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గతంలో హథీరాంజీ మఠానికి మహంత్ వ్యవహరించిన అర్జున్ దాస్ నిర్లక్ష్యంతోనే మఠానికి చెందిన భూములలో ఆక్రమణలు చోటుచేసుకున్నాయని, మఠం భూములను ఆక్రమించి ల్యాండ్ మాఫియాగా ఏర్పడి వాస్తవాలు తెలియని పేదలకు విక్రయిస్తున్నారని, జరుగుతున్న అక్రమ నిర్మాణాలను ఫోటోలు తీసిన మఠం సిబ్బందిని బంధించి భౌతిక దాడులు చేశారని, ఇకపై మఠం భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని హథీరాంజీ మఠం ఫిట్ పర్సన్ రమేష్ నాయుడు హెచ్చరించారు. గురువారం హథీరాంజీ మఠంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న హథీరాంజీ మఠంకు చెందిన 242/బిలోని 9.89 ఎకరాల భూమిలో అక్రమ నిర్మాణాలు జరుపుతు న్నారన్న సమాచారంతో ఈ నెల 18న మఠం సిబ్బంది అక్కడకు వెళ్లారు. ఫోటోలు తీయడానికి ప్రయత్నించగా వారిని అక్రమ నిర్మాణదారులు బంధించి భౌతికంగా దాడులకు పాల్పడ్డారన్నారు. సిబ్బందిపై దాడి చేసి వారి చేతిలో 50వేల పెట్టి ఫోటోలు తీసుకున్నారన్నారు. ఈ విషయాలను బయటకు చెబితే లంచం అడిగారని కేసు నమోదు చేస్తామని బెదిరించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు పెట్టడానికి మఠం సిబ్బంది భయపడే విధంగా బెదిరించారని, ల్యాండ్ మాఫియా వలన తమకు ప్రాణహాని ఉందని ఆ భయంతోనే మేము కేసు పెట్టలేమని మఠం సిబ్బంది చెప్పారన్నారు. ఇంత దౌర్జన్యంగా మఠం భూమిని కబ్జా చేస్తున్నారన్నారు. 242/బి లోని స్థలాన్ని మఠం ద్వారా 2015లో లీజు పొందిన చిన్నరంగయ్య, పెద్దరంగయ్యలు ఎండోమెంట్ ట్రిబ్యునల్ ద్వారా ఏడాదికి 2 వేల రూపాయలు చెల్లించే విధంగా అనుమతి తెచ్చుకున్నారన్నారు. వ్యవసాయం చేసుకోవడానికి అని పొందిన భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ లీజు రద్దు చేయవలసిందిగా హైకోర్టును ఆశ్రయించడం జరిగిందన్నారు. అయితే హైకోర్టు మఠంకు, లీజుదారుడుకి స్టేటస్కో ఇచ్చిందన్నారు. హైకోర్టు ఇచ్చిన స్టేటస్కో ఉత్తర్వులను గౌరవించకుండా తిరిగి సదరు భూమిలో దౌర్జన్యంగా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. ప్రస్తుతం సదరు స్థలంలో చేపట్టిన అక్రమ నిర్మాణాల ఫోటోలు తీసిన దానిపై ఎండోమెంట్ కమిషనర్ కు లేఖ రాశానన్నారు. స్పందించిన కమిషనర్ తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీలకు సదరు స్థలంలో నిర్మాణాలను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని లేఖలు రాశారన్నారు. సదరు స్థలంలో కడప జిల్లాకు చెందిన నవీన్ అనే వ్యక్తి ప్రధాన సూత్రధారుడుగా ఉన్నాడని, అతనిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. హథీరాంజీ మఠం భూములపై సరైన పర్యవేక్షణ లేకపోయినా కారణంగా నేడు మఠం భూములను కాపాడుకోవడం పెద్ద సవాలుగా మారిందన్నారు. 242/బి లో కొందరు పోలీసు ఉన్నతాధికారులు కూడా స్థలాలు కొన్నట్టుగా సమాచారం అందిందని, దీనిపై ఎస్పీకి ఫిర్యాదు చేయనున్నామన్నారు. మఠం భూముల స్వాధీన ప్రక్రియలో ఇలా ల్యాండ్ మాఫియా ద్వారా కొనుగోలు చేసిన పేదలు అన్యాయం అయిపోతున్నారని, ఇకనైనా మఠం భూములను ఎవరు అమ్మిన కొనవద్దని విజ్ఞప్తి చేశారు. కొందరు కోర్టు ద్వారా ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ చేసుకొని వివాదం సర్దుమని గాక డైరెక్ట్ రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారన్నారు. దీనినీ కూడా కోర్టు దృష్టికి తీసుకెళు న్నామన్నారు. గతం కన్నా మఠం భూముల క్రయవిక్రయాలపై ప్రజల్లో మార్పు వచ్చిందని, మరింత మార్పు వస్తే మఠం భూములను కాపాడుకోవడం సులువు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మఠం ఏఈఓ శ్రీనివాసులరెడ్డి, లా అధికారిని ఎస్ వి. కవిత పాల్గొన్నారు.



# వైకాపా యువజన విభాగ మండల అధ్యక్షుడు కామసాని లోకేషన్ రెడ్డి

**పెనుమూరు మేజర్ న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ మండల అధ్యక్షుడిగా కామసాని లోకేష్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుండి ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేసిన సేవను గుర్తించి గతంలో మండల బూత్ కన్వీనర్ గా పదవి చేపట్టి మండలంలో నీకోసం పన సంక్షేమ కార్యక్రమాలు చెప్పడం జరిగింది. దీంతో పార్టీ అధిష్టానం నుండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ మండల అధ్యక్షుడుగా ఎంపిక చేయడం జరిగిందని. తనపై నమ్మకం కల్పించిన తనకు ఇచ్చిన పదవికి తగు న్యాయం చేస్తూ పార్టీ ప్రతిష్ట, బలోపేతం కోసం అహర్నిషల కృషి చేస్తానని ఆయన అన్నారు.



# 30న 'రన్ ఫర్ జీసస్' ర్యాలీ ప్రారంభం

**- అధ్యక్షులు వేము దినకర్ బాబు**

**వాకాడు, మేజర్‌న్యూస్:** పునరత్థాను డైన క్రీస్తుకు జయ హెూ అంటూ స్వాగతం పలుకుతూ అన్ని క్రైస్తవ సంఘాలు, రన్ ఫర్ జీసస్ ఐక్య వేదిక ఆధ్వర్యంలో మా ర్చి 30 న శనివారం వేలాది మంది క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని నిర్వహింస్తున్నట్లు కోట,వాకాడు, చిట్టమూరు మండలాల పాస్టర్స్ అండ్ లీడర్స్ అసోసియేషన్ చైర్మన్ వేము దినకర్ బాబు తెలిపారు. గురువారం వాకాడు లోని సెయింట్ జేమ్స్ లూథెరన్ చర్చి నందు రన్ ఫర్ జీసస్ ర్యాలీపై వాకాడు, కోట,చిట్టమూరు మండలాల నుండి పాస్టం, సంఘ నాయుకుల తో ఎన్నికల నియామాలి పై అవగాహనకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాకాడు డిప్యూటీ తహసీల్దార్ సందీప్, వాకాడు సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్‌లు పాల్గున్ని ఎన్నికల నియమావలి గురించి వివరించారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీలో రాజకీయ నాయుకులు పాల్గున్నరాదు, శాంతి యుతం గా ర్యాలీ చేపట్టాలి, మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయరాదు అనీ వారు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంగిస్తే చర్యలు తీసుకుంటాం అనీ వారు సూచించారు. ఈ సందర్బంగా కె వి సి చైర్మన్ అధ్యక్షులు దినకర్ బాబు మాట్లాడుతూ క్రైస్తవు లు ఐకమత్యంతో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. మార్చి30 శనివారం ఉదయం 6గంటలకు వాకాడు లూథ్రన్ చర్చి నుండి ర్యాలీ ప్రారంభం అయ్యి కోట మండలం లోని వెంకన్నపాలెం మీదుగా కోట గాంధీ బొమ్మ. ఆర్టీసీ కూడలి నుండి కోట క్రాస్ రోడ్డు వద్దకు చేరుకొని ర్యాలీ ముగుస్తుంది అనిఆయన తెలియజేశారు. మానవులపై కరుణ, ప్రేమ కురిపించిన ఏసుక్రీస్తు పాపులకోసం చివరికి శిలువపై ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఏసుక్రీస్తు చూపిన మార్గం అందరకి ఆదర్శప్రాయం కావాలని వేము దినకర్ బాబు తెలిపారు. రన్ ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించడం వలన మత సామరస్యానికి అద్దంపడు తాయన్నారు. మృత్యుంజేయుడైన ఏసుక్రీస్తుకు స్వాగతంపలుకుతూ సంబరాలమధ్యవాకాడుతోపాటు కోట మండలంలో ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమం నిర్వహిస్తు న్నారని తెలిపారు. పునరుత్థాను డైన ఏసుక్రీస్తును స్తుతిస్తూ కుల, మతాలకు ఆతీతంగా వేలాది మంది రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్నాలి అనీ ఆయన పిలుపునిచ్చారు. కరుణ, క్షమాగుణం క్రీస్తు స్వతం అన్నారు. సంఘాలన్ని సమైక్యంగా కలిసి క్రీస్తుకు శిలువ వేయడం, క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా క్రైస్తవ సంఘాలన్ని సమైక్యంగా కలిసి క్రీస్తుకు శిలువ వేయడం, క్రీస్తు పునరుత్థానం వంటి అంశాల ప్రాధాన్యతను తెలియజేప్పేందుకు ప్రతి యేటా నిర్వహించే 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దినకర్ బాబు తెలిపారు. ఈ రన్‌ను ప్రతి సంవత్సరం పవిత్ర శనివారం నాడు అంటే గుడ్ ఫ్రైడే, ఈస్టర్ సండేల నడుమ.. ప్రభువు క్రీస్తును శిలువ మరియు పునరుత్థాన సందేశం వివరించడం కోసమే ఈ ర్యాలీ నిర్వహిసున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రశాంతబాబు. అజయ్. సుమంత్, పాస్టర్ ప్రభాకర్, డేనియల్ చంద్రబాబు, పాల్గొన్నారు.



# 24, 25వ తేదీల్లో తిరుమలలో తుంబురుతీర్థ ముక్కోటి

**తిరుమల మేజర్ న్యూస్:** తిరుమల తుంబురు తీర్థ ముక్కోటి ఉత్సవం మార్చి 24, 25వ తేదీల్లో ఘనంగా జరుగనుంది. తీర్థానికి విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా తుంబురు తీర్థానికి మార్చి 24వ తేదీ ఉదయం 5 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు, మళ్లీ మరుసటి రోజైన మార్చి 25వ తేదీన ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే భక్తులను అనుమతిస్తారు. పాపవి నాశనం డ్యామ్ వద్ద భక్తులకు అల్పాహారం, అన్నప్రసాదాలు, త్రాగునీరు అందిస్తారు. ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు, మందులు, పారామెడికల్ సిబ్బంది అందుబాటులో ఉంచనున్నారు. తీర్థానికి ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె, శ్వాస కోస సమస్యలు, స్థూలకాయం ఉన్నవారికి అనుమతి లేదు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపెట్టెలు తీసుకురాకూడదని టిటిడి విజ్ఞప్తి చేస్తోంది. పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టనున్నారు. ఫాల్గుణ మాసంలో ఉత్తరఫల్గుణీ నక్షత్రంతో కూడిన పౌర్ణమినాడు తుంబురు తీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీ. ఈ పర్వదినాన తీర్థస్నానమాచరించి, దానధర్మాలు చేసి స్వామివారిని భక్తులు దర్శించుకుంటారు. ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే తుంబురు తీర్థ ముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. ఈ ముక్కోటిలో టిటిడి అధికారులు, అర్చకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొంటారు.

# పేదల కడుపు నింపుతున్న పుణ్యదంపతులు

**- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న బొల్లినేని దంపతులు**



**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** దేవుళ్లు... వారి ఆకలి తీర్చడమే తమ ధ్యేయంగా తలంచి బొల్లినేని జగన్నాధం నాయుడు దంపతులు తలపెట్టిన నిత్యాన్నదానం నిరంతరాయంగా కొనసాగుతున్నది. అన్నదానం మహాదానమని, ఆకలి తీర్చడంలో మనసు ఎంతో సంతృప్తినిస్తుందని రాచగున్నేరి మాజీ సర్పంచ్ నిరంతరాయ అన్నదాత బోల్లినేని జగన్నాధం నాయుడు ఆనందం పొందుతున్నారు. గత రెండు సంవత్సరాల నుంచి నిరంతరాయంగా పేదల ఆకలి తీరుస్తున్న బొల్లినేని జగన్నాథం నాయుడు ఆకలితో ఉన్న పేదవారు అన్నం కోసం ఎక్కడ ఎదురు చూసే పని లేకుండా వారికోసం శ్రీకాళహస్తి పట్టణ సమీపంలో పేదల కడుపు నింపడానికి శాశ్వతంగా ఒక స్థానాన్ని ఏర్పాటుచేసి ఆకలితో ఉన్నవారికి పట్టెడన్నం పెడుతూ అన్నార్ధుల కడుపు నింపుతూ మానవత్వం చాటుకుంటూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తన సొంత నిధులతో ఆహార పదార్థాలను సురక్షిత సువాసనలతో వండిస్తూ అనార్తుల ఆకలి తీరుస్తు జన హృదయాలలో స్థానం అందుకోవడంతోపాటు అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని రాచగున్నేరి మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాధం నాయుడు ఇప్పటి వరకు ఏలినోళ్ల కంటే భిన్నంగా తనదైన శైలిలో ప్రజా సేవకు అంకితం అవుతూ నియోజకవర్గ సామాన్య ప్రజలు గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. రోజూ మధ్యాహ్నం సగటున 500 మంది వరకు ఇక్కడ అడిగిన వారికి లేదనకుండా ఉచితంగా భోజనం పెడుతూ పేదల ఆకలి తీరుస్తున్నాడు. ప్రతి రోజూ రాచగున్నేరిలోని తన ఇంటి వద్దనే భోజనం వండుకుని ఓ వాహనం ద్వారా శ్రీకాళహస్తిలోని తన దుకాణం వద్దకు తీసుకు వస్తాడు. ఇక్కడ తానే స్వయంగా వడ్డిస్తూ పేదలకు అన్నదానం చేస్తాడు. ఆకలి తీరిన తరువాత పేదల ముఖంలోని ఆనందం చూసి ఈయన తృప్తి చెందుతుంటాడు. తనకు శక్తి, సామర్థ్యాలు ఉన్నంత వరకు ఈ సేవా కార్యక్రమం కొనసాగించాలన్నదే తన లక్ష్యమని జగన్నాథం నాయుడు అంటున్నారు. దానాల్లోకెల్లా గొప్పది అన్నదానం అని, ఆకలితో ఉ న్న వాడికి పట్టెడన్నం పెడితే ఎంతో పుణ్యమన్నారు బొల్లినేని జగన్నాధం నాయుడు. పేదవాడు ఒకపూట అన్నంకు తపిస్తుంటాడని, అటువంటి వాడికి కడుపునిండా అన్నం పెడితే ఎంతో తృప్తి చెందుతాడన్నారు బొల్లినేని జగన్నాధం నాయుడు. తాను చేసే సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన అర్ధాంగి కళావతి కూడా మహాత్మా జ్యోతిరావు పూలేకి సావిత్రి బాయి పూలే వలే, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ సతీమణి రమా బాయి వలే చెదోడు వాదోడుగా నిలిచి నిరుపేదల ఆకలి తీర్చే అన్న పూర్ణగా నిలుస్తూ, మాజీ సర్పంచి జగ్గన్నాధం నాయుడు చేస్తూ వున్న సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ వున్నారు. నిత్యం పేదల ఆకలి తీరుస్తున్న బొల్లినేని కుటుంబం మా అందరి చల్లని దీవెనలతో మరింత అభివృద్ధి చెందాలని ఆకలి తీర్చుకున్న పేదలు కోరుతున్నారు. ఆకలి తీరిన తరువాత పేదల ముఖంలోని ఆనందం చూసి ఈయన తృప్తి చెందుతుంటాడు. తనకు శక్తి, సామర్థ్యాలు ఉన్నంత వరకు ఈ సేవా కార్యక్రమం కొనసాగించాలన్నదే తన లక్ష్యమని జగన్నాథం నాయుడు అంటున్నారు. దానాల్లోకెల్లా గొప్పది అన్నదానం అని, ఆకలితో ఉన్న వాడికి పట్టెడన్నం పెడితే ఎంతో పుణ్యమన్నారు బొల్లినేని జగన్నాధం నాయుడు. పేదవాడు ఒకపూట అన్నంకు తపిస్తుంటాడని, అటువంటి వాడికి కడుపునిండా అన్నం పెడితే ఎంతో తృప్తి చెందుతాడన్నారు బొల్లినేని జగన్నాధం నాయుడు.